సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 13 ఏప్రిల్ 2024 | పేజీలు 08

### ఇంటర్ ఫలితాలలో
# తిరుపతి "రామ్ అకాడమీ" విజయ బేరి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్ర థమ, ద్వితీయ సంవత్సరము పరీక్షా ఫలితాలలో తిరుపతి రామ్ అకాడెమి వి ద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయభేరి మోగించినట్లు అకాడమీ బ్రాంచ్ హెడ్ మధుసూదన్ తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని ఆ కళాశాల ప్రాంగణంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రామ్ అకాడమీ ఉత్తమ ప్రణాళిక, అత్యుత్తమ విద్య బోధన అనుసరించి ఉత్తమ ఫలితాలు సాధి స్తోందని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో బైపీసీ లో 940 మార్కులకు పైగా విద్యార్థులు జగన్, సుష్మ, ప్రదీప్ పటేల్, యూజద్ బాషా, ప్రశాంత్, జాహ్నవి. జూనియర్ ఇంటర్ ఎంపీసీ , బిపీసీ లో 420 పైగా విద్యార్థులు ప్రణమ్య, చరణ్ కార్తికేయ, గిరిప్రశాంత్, దిలీప్ కుమార్, లహరి అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ లో 94 %, సీనియర్ ఇంటర్లో 92 % ఉత్తీర్ణులైనట్లు వెల్లడించారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు అకాడెమీ చైర్మన్-వైవిఆర్, సీఈఓ - మధుసూదన్, డైరెక్టర్ నూకల శ్రీహరి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అ ధ్యాపక అధ్యాపకేతర బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రానున్నది ప్రజా పాలన
### ఎన్నికల ప్రచారంలో గాలి భాను ప్రకాష్



**పుత్తూరు, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో ప్రజా పాలన రాబోతున్నదని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పరిపాలిస్తారని గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం నగరి మున్సిపల్ పరిధిలోని సత్ర వాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ ల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలు ఇబ్బంది పడిన సమస్యలను తెలుసుకొని ఆయన స్పందించారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని తెలుగుదేశం జనసేన బిజెపి కలిసి రాష్ట్ర అభివృద్ధికి ముందడుగు వేస్తోందని ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు సహకరించి ప్రజా పాలన తీసుకురావడానికి ముందుండాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతోపాటు నాలుగు వేల రూపాయల పింఛను నేరుగా ఇంటి వద్దకే అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ప్రతి ఒక్క పౌరుడు ప్రతి మహిళ అవతాతలు గుర్తించి జగన్కు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

# బీసీలే టీడీపీకి వెన్నుముక
### 10 అంశాలతో బీసీ డిక్లరేషన్.... బీసీల సంక్షేమం వైసీపీ బూటకం...
### నిధుల్లేని 56 బీసీ కార్పోరేషన్లు... పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి, మేజర్ న్యూస్**

బీసీలే తమ పార్టీకి వెన్నుముక అని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నా రు. శుక్రవారం పాకాల మండల పరిధిలో ఉదయం పదిట్ల బైలు మధ్యాహ్నం మద్దినాయ నపల్లి గ్రామంలో ఘనంగా జ యహెూ బిసి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతి థిగా పులివర్తి సుధారెడ్డి హాజం ్యయ్యారు. ఈ సంద ర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయ కులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ బీసీ అంటేనే ఒక భరోసా, బీసీ అంటేనే ఒక బాధ్యత, బీసీ అంటే ఒక భవిష్యత్ అని పేర్కొన్నారు. బీసీలు బలహీన వర్గాలు కాదు..బలమైన వర్గాలని చేసి చూపించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తర్వాత చంద్రబాబు పెద్దఎత్తున బీసీ సోదరులను ప్రోత్సహించారని తెలిపారు. టీడీపీ- జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి కోసం 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించారని గుర్తు చేశారు. స్థానికసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్ల తగ్గించి 16వేల మంది బీసీలకు పదవులు దూరం చేశారన్నారు. 75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారని ఆరోపించారు.

### ఇంటర్ ఫలితాల్లో
# ఒకేషనల్ విద్యార్థుల ప్రతిభ


2లో..

# మీ నమ్మకానికి నేనే భరోసా
### నాపై నమ్మిక ఉంచి నన్ను గెలిపించండి
### ఉమ్మడి పార్టీ అభ్యర్థి డాక్టర్ విజయశ్రీ


2లో..

# 18ఎ ప్రకారం
# ఓటు హక్కు వినియోగించుకోవాలి
### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



**తిరుపతి మేజర్ న్యూస్**

రిటర్నింగ్ అధికారి సూచించిన తేదీ నాడు నిర్దేశిత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, అత్యవసర సర్వీసులు శాఖల అధికారులు సంబంధిత నియోజకవర్గంలో తమ ఓటు హక్కును భారత ఎన్నికల సంఘం సవరించిన నిబంధన 18ఎ ప్రకారం వినియోగించుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

మిగతా 2 లో

### మద్యపానం నిషేధంతో
# జగన్ లక్ష కోట్లు లూట్


వివరాలు 4 లో

# నిష్పక్షపాతంగా భూ సర్వే నిర్వహించండి
### జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు


వివరాలు 3 లో

# టీటీడి ఈహెచ్ఎస్ రూ.5లక్షలు పెంచాలి
### జె ఈ వో ను కలిసిన టీటీడీ ఉద్యోగులు వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

టిటిడి ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్) ను రూ.5లక్షలు పెంచాలని తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త కార్యనిర్వహణ అధికారిణి (జేఈవో) గౌతమిని ఉద్యోగస్తుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. జేఈవో గా బాధ్యతలు స్వీకరించిన గౌతమిని టీటీడీ ఆఫీస్ సబార్డినేట్స్, దఫేదార్స్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శైలేంద్ర కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అడసలపల్లి వాసు ఆధ్వర్యంలో జే ఈ ఓ గౌతమిని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

2లో..

# జిల్లాలో తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించండి
### జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్.** జిల్లాలో తాగునీటి కి సంబంధించి ఎటువంటి సమస్య రాకుండా చూడాలని ఇప్పటికే గుర్తించిన నీటి వనరులకు సంబంధించి రిపేర్లను అనుమతులు వచ్చేవరకు ఆగకుండా పంచాయతీ నిధులతో చేయించుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి క్షేత్రస్థాయిలో అవగాహన మరింతగా కల్పించాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామీణ నీటి సరఫరా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

2లో..

## 18ఎ ప్రకారం ఓటు హక్కు వినియోగించుకోవాలి

శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారు లు, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర స ర్వీసులు శాఖల అధికారులు, సిబ్బంది ఫారం 12 డి నందు ఏప్రిల్ 22 తేదీ లోపు సంబంధిత రిట ర్నింగ్ అధికారి కార్యాలయానికి సమర్పించి వారు సూచించిన తేదీ నాడు నిర్దేశిత ప్రదేశంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ నందు తమ ఓటు హక్కును భారత ఎన్నికల సంఘం సవరించిన నిబంధన 18ఎ ప్రకారం వినియోగించుకోవాల్సి ఉంటుంద ని, ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారు లు, సిబ్బంది, అలాగే పోలీస్ శాఖ వారు ఎస్పీ ద్వారా ఫారం 12 నందు పోస్టల్ బ్యాలెట్ కు దర ఖాస్తు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమ ర్పించాలని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ సదరు ఉ ద్యోగి ఇంటికి పంపడం జరగదని తెలిపారు. ఈ మార్పు గమనించాలని సూచించారు.ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నాగ మల్లేశ్వర రావు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలే టీడీపీకి వెన్నుముక

మత్స్యకార సోదరులను కూడా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నేతలపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వేధించారన్నారు.కాంగ్రెస్ హయాంలో ఫెడరేషన్లు ప్రారంభిస్తే... రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం నిధులు కేటాయించడంతో పాటు ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిందని పులివర్తి సుధారెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ కేటాయించని తరగతులకు ఆ బడ్జెట్‌లో ప్రత్యేక స్థానమిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 137 బీసీ కులాలను గుర్తించి ప్రతి కులానికీ చెందిన పేదలకు లబ్ధి కలిగేలా చర్యలు చంద్రబాబు చర్యలు తీసుకున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. అప్పట్లో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లన్నింటినీ రద్దు చేసి మళ్లీ అదే పేర్లతో కొత్తగా 56 బీసీ కార్పొరేషన్లకు 56 మంది చైర్మన్లు 672 మంది డైరెక్టర్లు ను నియమించి ఉత్సవ విగ్రహాలు చేశారని మదనపడ్డారు.. 2020 డిసెంబరు 17వ తేదీన వీరి నియామకం జరిగిందని, బీసీ చైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోడానికి కనీసం కుర్చీలు, విధులు నిర్వహించడానికి కార్యాలయాలు లేవని వైసీపీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రతి లబ్దిదారులకు చేర్చేందుకు నా భర్త పులివర్తి నాని కృషి చేస్తారని పులివర్తి సుధారెడ్డి హామీ ఇచ్చారు. బీసీలు అత్యధికంగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో వారి అభ్యున్నతికి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని ఒక్క అవకాశం ఇస్తే నా భర్త తన నిజాయితీని నిరూపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో ఒకేషనల్ విద్యార్థుల ప్రతిభ

కుప్పం,మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కుప్పం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు... ప్రిన్సిపల్ జ్యోతిస్వరణ్, అధ్యాపకులు జగదీష్ బాబు తెలిపారు. మొదటి సంవత్సర ఫలితాల్లో సుస్మిత(489 మార్కులు), లలితా కుమారి(487 మార్కులు), సెకండ్ ఇయర్ ఎం.ఎల్.టీ ఫలితాల్లో నస్రీన్ (979), ధనుశ్రీ (977), ఓఏ ఫలితాల్లో హేమావతి (959) మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో టిఎంఆర్ ప్రభంజనం

**.966 మార్కులతో మండల ఫస్ట్...సీనియర్ ఇంటర్ లో 95శాతం,జూనియర్ ఇంటర్ లో 92 శాతం పలితాలు.**



**చిట్టమూరు మేజర్ న్యూస్...** శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో చిట్టమూరు మండలం కొత్తగుంట లోని తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యా సంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులు,ఉత్తీర్ణత శాతం సాధించి మండలంలో మొదటి స్థానం దక్కించుకుని ప్రభంజనం సృష్టించారు.సీనియర్ ఇంటర్ లో 97 మంది విద్యార్థులకు గాను 89 మంది ఉత్తీర్ణత సాధించి 95 శాతం నమోదు కాగా,జూనియర్ ఇంటర్లో గాను 119 మందికి గాను 109 మంది ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీకి చెందిన టి లిఖిత 966 మార్కులల ,జూనియర్ ఇంటర్ ఎంపీసీకి చెందిన నాని 451 మార్కులతో మండల మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీకి చెందిన ఏ కీర్తి 964 మార్కులతో రెండో స్థానం,ఎస్ చందన 958మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. సీనియర్ బైపిసికి చెందిన పి సంధ్య 882,కె నీలిమ 865 మార్కులు సాధించగా,సీఈసీకి చెందిన సి కార్తీక్ 927 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో కే రాకేష్ 450 మార్కులు,ఆర్ సుష్మ,జి నందిని లు 448,బైపిసిలోవి చండీశ్వరి 402 మార్కులు సాధించగా,సీఈసీకి చెందిన ఐ గాయత్రి 411 మార్కులు సాధించారు .మారుమూల ప్రాంత మైన చిట్టమూ రులో తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యా సంస్థల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలోఅత్యధిక మార్కులు,ఉత్తీర్ణత సాధించడంపై పలువురు హర్షం వ్యక్తం చేసి,అభినందించారు. క్రమ శిక్షణ,అత్యుత్తమ విద్యా బోధనతో విద్యార్థులు అత్యధిక మార్కులు, ఉతీర్ణత సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి తెలిపారు.100 శాతం ఫలితా లు, మరింత మెరుగైన మార్కుల సాధనకు క్రమశిక్షణతో పని చేస్తామన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మనోహర్ రెడ్డి,డైరెక్టర్ విజయలక్ష్మి అభినందించి సన్మానించి,శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రిన్సిపల్ రహంతుల్లా,మేనేజర్ ఆశా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులను అభినందించి ,శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన గురుకులాల విద్యార్థులు



**దొరవారిసత్రం,మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని బీసీ గురుకుల పాఠశాల( బాలురు) కస్తూర్బా గాంధీ విద్యాలయం ( బాలికలు) మావిళ్ళ పాడులోని ఏపీ మోడల్ స్కూల్, కళాశాలలో చదివిన ఇంటర్ విద్యార్థులు శుక్రవారం విడుదలైన ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు120 మందికి గాను 119 ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్92 గాను 91రు ఫలితాలు సాధించారు. మొదటి ఏడాది ఎంపీసీ గ్రూపులో ఎస్ ఎన్ ప్రవీణ్ 462 మార్కులు పొందారు. బైపిసి గ్రూప్ జీ లోకేష్ 429 మార్కులు సాధించారు. సి ఈ సి ఉమా మహేష్ 465 మార్కులను పొందారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ బ్రహ్మానందం966, బైపిసి టి విష్ణు 957, సి ఈ సి వెంకయ్య866 మార్కులతో ఉత్తమ ఫలితాలు పొందారు. రెండు సంవత్సరాలకు కలిపి 99 % శాతం ఫలితాలు సాధించారు. అదేవిధంగా మావిళ్ళ పాడు మోడల్ కళాశాలలో మొదటి ఏడాది21/16.76% కాగా, ద్వితీయ సంవత్సరం28/24 మంది ఉత్తీర్ణతతో 86% శాతం ఫలితాలు సాధించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యాభ్యాసం సాగించిన ఒకేషనల్ కోర్స్ విద్యార్థినిలు 32/32 మంది ఉత్తీర్ణత పొందారు. రెండవ సంవత్సరం32/32 మంది ఫలితాలు సాధించారు. మొదటి ఏడాది లహరి 485మార్కులు పొందారు.అదేవిధంగా సెకండ్ ఇయర్ విద్యార్థిని పి నాని 913 మార్కులు పొందారు. ఈ కళాశాలలో నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్సిహెచ్ సుమలత, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యా బోధనలో కృషిచేసిన లెక్చరర్లకు అభినందించారు.

# ఆ పంచాయితీలో పరిస్థితులు దారుణం

**- అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి- నా తండ్రి పులివర్తి నాని తోనే మార్పు సాధ్యం**

**ఇంటింటి ప్రచారంలో యువనేత పులివర్తి వినీల్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం, వెంకటపతి నగర్ పంచాయితీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, అరాచక శక్తులు, గంజాయి ముఠాలు రాజ్యమేలుతున్నాయని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. శుక్రవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన వెంకటపతి నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి నా తండ్రి పులివర్తి నాని ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పులివర్తి వినీల్ మాట్లాడుతూ వెంకటపతి నగర్ అరాచక శక్తులకు అడ్డాగా మారింది. గంజాయి, రౌడీ బ్యాచ్లకు ఆవాసంగా తయారైంది. అధికార పార్టీ నేతల అండదండలతో అల్లరిమూకలు రెచ్చిపో తున్నాయి. అలాగే తాగునీటి సమస్య, మురుగు కాలువలు, రేషన్ కార్డులు, ఇంటి ప ట్టాల సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. అ న్ని సమస్యలను నా తండ్రి పులివర్తి నాని దృష్టికి తీసు కువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వినీల్ భరోసా ఇ చ్చారు. యువత భవిష్యత్తు కోసం పరితపించే నా తండ్రి తోనే మార్పు సాధ్యమని మరోసారి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలని పులివర్తి వినీల్ కోరారు.



## జిల్లాలో తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించండి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి పంపిణీ వ్యవస్థకు సంబంధించి రిపేర్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఆ రిపేర్లను వెంటనే చేయించుకోవాలని అన్నారు. ప్రధానంగా పలమనేరు, కుప్పం పుంగునూరు ప్రాంతాలలో త్రాగునీటికి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని గ్రామపంచాయతీ నిధులను నిబంధనల మేరకు ఉపయోగించుకొని రిపేర్లు చేయించుకోవాలని అన్నారు. ఒకే గ్రామంలో వనరులు ఎక్కువగా ఉండి, రిపేర్ చేయించాల్సినవి ఎక్కువగా ఉండి నిధులు తక్కువగా ఉంటే తక్కువ ఖర్చు అయ్యే వాటికి ప్రాధాన్యత ఇచ్చి రిపేర్లు చేయించుకుని నీటి సరఫరా వ్యవస్థను ఆపకుండా చూడాలని అన్నారు. రిపేర్లకు గుర్తించిన ప్రాంతాలలో అనుమతులతో అవసరం లేకుండా వెంటనే చేయించుకోవాలని అన్నారు. మెకానిక్ లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని మండల స్థాయిలో ఎంపీడీఓ ల ఆధ్వర్యంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకొని చేపట్టాల్సిన చర్యలు గురించి నివేదికలు ఇవ్వాలని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడం జరుగుతోందని దీనివల్ల ఎవరు వడదెబ్బకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని క్షేత్ర స్థాయిలో వడదెబ్బకు గురికా కుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి మండల స్థాయి అధికారులతో ఎంపీడీవోలు సమీక్ష నిర్వహించి వేసవి తీవ్రత గురించి అలాగే వడదెబ్బకు గురి కాకుండా తీసుకుంటున్న చర్యలతో పాటు చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి సి ఈ ఓ గ్లోరియా,గ్రామీణ నీటి సరఫరా ఎస్ ఈ విజయ్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారిని లక్ష్మీ, తదితరులుపాల్గొన్నారు.

## మీ నమ్మకానికి నేనే భరోసా!



**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :-** మీ నమ్మకానికి నేనే భరోసా! అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తా! నాపై నమ్మిక ఉంచి నన్ను గెలిపించండి అంటూ ఉమ్మడి పార్టీ అభ్యర్థిని డాక్టర్ నెలవల విజయశ్రీ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆమెకు మండల పరిధిలోని శ్రీ ధనమల్లి కొక్కువారిపల్లి కంద్రిగ, మొదలగు గ్రామాలలో ఘన స్వాగతం పలికారు. ఆమె ఆ గ్రామంలో ప్రతి మహిళను నా గెలుపు కోసం కృషి చేయండి అంటూ అభివృద్ధి ఏమిటో మీరందరూ చంద్రబాబు నాయుడు పాలనలో చూడాలంటూ ప్రచారం నిర్వహించారు. విజయశ్రీ గెలుపు దిశగా ఎన్. ఆర్. ఐ (గుప్త బృందం) హైదరాబాదు నుండి తెలుగు మహిళలు ప్రచార తోడ్పాటుకు, సహకరించారు. హైదరాబాదు నగరాన్ని నాడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశాడు మేమే నిదర్శనమని, అలాంటి అభివృద్ధి ఆంధ్రాలో జరగాలంటే తెలుగుదేశం పోటీ అభ్యర్థులను గెలిపించుకొని, చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా చూడాలని హైదరాబాద్ మహిళలు కూడా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఇట్టి గుంట రత్నయ్య, మండల నాయకులు పురుషోత్తం యాదవ్, వంకా సుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్య యాదవ్, బట్ట శ్రీనివాసులు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, ఒలిపి వెంకటయ్య తిరు నామల్లి ముత్యాలయ్య,తెలుగు యువత నాయకులు సంచి విజయ్ కుమార్, సురేష్ రెడ్డి, నాయకులు నాగేంద్ర నాయుడు, మణి, ప్రసాద్ నాయుడు, బాబు నాయుడు, వెదురుపట్టు మాజీ సర్పంచ్ పరంధామయ్య, మహిళా నాయకులు సుజాత, జి.ప్రమీలమ్మ, కార్యకర్తలు అబిమానులు తదితరులు పాల్గొన్నారు.ద

## టిటిడి ఈహెచ్ఎస్ రూ.5లక్షలు పెంచాలి

ఈ సందర్భంగా నాయకులు జేఈవో పరిధిలోని ఆరోగ్యం,విద్య కు సంబంధించిన పలు అంశాలపై వివరించారు. అందులో ముఖ్యంగా ఉద్యోగులు ఏదైనా అనారోగ్యం బారిన పడితే ఆసుపత్రుల్లో వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు టీటీడీ ఉద్యోగి ఆసుపత్రిలో అడ్మిట్ అయితే అతనికి జనరల్ వార్డులో ఇన్ పేషెంట్ గా అడ్మిట్ చేసుకుంటున్నారని జేఈవో దృష్టికి తీసుకొచ్చారు. అలాకాకుండా షేరింగ్ రూములు కేటాయించి అందులో వైద్యం అందించేలా చొరవ చూపాలని వారు జేఈఓ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా టిటిడి ఉద్యోగులకు ఇస్తున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా నగదు ప్యాకేజీ ని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన జేఈవో త్వరలోనే ఆదిశగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో

# నిష్పక్షపాతంగా భూ సర్వే నిర్వహించండి



## జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** భూ సర్వేకి సంబంధించి మీ వద్దకు వచ్చిన ప్రజలు చిరునవ్వుతో వెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా సర్వే భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా తో కలసి జాతీయ సర్వే దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా జాతీయ సర్వే దినోత్సవ సంద ర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. భూ సర్వేకి సంబంధించి మన వద్దకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలి గించకుండా సంతృప్తికరంగా వారు చి రునవ్వు తో వెళ్ళే విదంగా సర్వేయర్లు పని చేయా లన్నారు. వంద సంవ త్సరాల తర్వాత భూ రీ సర్వే చేయడ శ్రమతో కూడు కున్న పనిని అయినను జిల్లాలో మీరందరూ బాగా భూ సర్వే పనులు నిర్వహించడం జ రిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మిమ్మల్ని అభి న ందిస్తున్నాను తెలిపారు. ఈ సర్వే సమయంలో టెక్నా లజీని ఉపయోగించి పనిచేశారని ఇది మీకు రాబోయే కాలంలో చాలా ఉపయోగకరమైనదని తెలిపారు. రా బోయే రోజుల్లో కూడా ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత మిగిలి ఉన్న సర్వే పనులన్నింటిని కూడా పూర్తి చేయాలన్నారు. రికార్డులను ప్రక్షాళన చేసుకుంటే సర్వే నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉండ దన్నారు.ఎన్నికల నిర్వహణలో సర్వేయర్లు కీలకం రూట్ మ్యాపులు తయ్యారు చేయడం తో పాటుగా సంబందితా ఆర్ ఓ లు తహశీల్దార్లు కు సహకరించాలన్నారు, ఎన్నికల లో మీకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించా లన్నారు. సర్వే చేసే పనులకు సంబంది మీరు ఫిట్నెస్ గా ఉండడానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, అప్పుడప్పుడు క్రీడల పోటీలలో పాల్గొనాలన్నారు. ఈ నెల 10న జాతీయ సర్వే దినోత్సవం సంద ర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటల పోటీలలో అన్ని మండలాలకు సంబంధించిన సర్వేయర్లు పాల్గొ నదంజరిగిందని, గెలుపొందిన వారిని అభినందిస్తూ వారికి మెమొంటోస్ ను మెరిట్ సర్టిఫికెట్లను అంద జేశారు.ఈ సమావేశంలో లోని డివిజన్ సర్వేయర్లు మండల సర్వేయర్లు గ్రామ వార్డు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలు... కలెక్టర్‌కు ఆహ్వానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ కు అంబేద్కర్ భవన్ కమిటీ చైర్మన్ డాక్టర్ పరమశివన్ ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కమిటీ సభ్యులు కలిశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఎన్నికల కోడ్ ఉన్నందున నివాళులర్పించేందుకు హాజరవుతానని తెలిపారన్నారు. ఇందులో కమిటీ సభ్యులు త్యాగరాజు, ఇంద్రముని, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఎం.హిమశైలకి డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాల యం ఫార్మసీ పరిశోధన విద్యార్థిని ఎం.హిమశైలకి డాక్టరేట్ ను ప్ర ధానం చేశారు. ఆమె విశ్వవిద్యాలయ ఫార్మసీ ఆచార్యులు సంత్రాణి ఠాకూర్ మార్గదర్శకత్వంలో "స్టడీస్ ఆన్ ప్రొటెక్టివ్ రోల్ ఆఫ్ సెలెక్టెడ్ ఇండియన్ స్పైసెస్ ఇన్ సెరిబ్రల్ కిస్చేమియా రీపర్ఫ్యూసిన్ ఇంజూరీ అనే అంశం పై ఆమెకు డాక్టరేట్ లభించిందని యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎక్సమినేషన్స్ డాక్టర్.జీవన జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఎం.హిమశైలకి సూపెర్వైజెర్ సంత్రాణి ఠాకూర్, ఫార్మసీ ప్రొఫెసర్స్, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన గురుకుల విద్యార్థులు



**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కాలేజీ నందు జూనియార్ ఇంటర్మీడియట్ మొత్తం విద్యార్థులు 38 మంది అందులో పరీక్ష రాసిన వారు 37 మంది పాసైనవారు 36 మంది . సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు మొత్తం 36 మంది అందులో పరీక్ష రాసిన వారు 35 మంది పాస్ అయిన వారు 33 మంది. సీనియర్ ఇంటర్ లో ఫస్ట్ 836 జి.భానుప్రసాద్,సెకండ్ 810 డి.దినకర్ బాబు , సీ ఇ సీ లో ఫస్ట్ 788 వై.పవన్ ప్రకాశ్, సెకండ్ 770 కె.కుమార్,జునియర్ మెకానిక్ లోఫస్ట్453 టి.ప్రభు, సెకండ్ 448 ,సీ ఇ సీ లో ఫస్ట్ 432 మార్కులు,వై.నవీన్ సెకండ్ 427 మార్కులు ఆర్.బాలాజీ, ప్రిన్సిపల్ శ్రీరామానుజచార్యులు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ శాతం ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభి షేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు ని ర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజ్ ఫలితాల్లో
# 45 శాత ఉత్తీర్ణత



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉన్న ఆర్ కే ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్వేటినగరం మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష లలో ద్వితీయ సంవత్సరము లో విద్యార్థులు 45 శాతం మొదటి సంవత్సరంలో విద్యార్థులు 28 శాతము ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రధానాచార్యులు స్వరూప తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విద్యార్థిని పి హాకీఫా951/1000 మొదటి స్థానం సాధిం చగా పి లికిత 781/1000 రెండవ స్థానంలో నిలిచి నది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ చెందిన ఆర్ పి నరసింహారావు 420/470 మొదటి స్థానం ఎమ్మెల్సీకి చెందిన ఆర్ వైష్ణవి 413/500 ద్వితీయ స్థానం సీఈసీ కి చెందిన జి శృతి 411/500 తృతీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ పి స్వరూప పేర్కొ న్నారు. బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవ త్సరం 35 మంది పరీక్షలు హాజరుకాగా 11 మంది పాస్ అయినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుతెలిపారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహం ఆవిష్కరణ

### శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చిలకావారి కండ్రిగ గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహొత్సవంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్వామి వారి హొమంలో పాల్గొని అనంతరం నూతన ఆంజనేయ స్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,మండల అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ నాయుడు, బోర్డు మెంబర్ భాస్కర్,చంగల్ రాయలు,శీను, మనోహర్,రమణయ్య, కిష్టయ్య,బాబు,రమేష్,వెంకటేష్,అంకలయ్య,శ్రీనివాసులు,బి వెంకటేష్,వై వెంకటేశ్వర్లు,మనీ నాయుడు, సుబ్బయ్య,గంగాధరం తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలోజూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో స్థాపించిన మొదటి సంవత్సరం నుండీ అత్యున్నత మార్కులతో అగ్రగామిగా నిలిచిన ఏకైక విద్య సంస్థ కుప్పం జూనియర్ కళాశాల అని బి.సీ.ఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీ.సీ నాగరాజ్, చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు ప్రబ్మాట్లాడుతూ శుక్రవారం ఇంటర్ మిడియట్ బోర్డు వారు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కుప్పం జూనియర్ కళాశాల అత్యున్నత మార్కులతో అదే పరంపరను కొనసాగిస్తూ విజయకేతనం ఎగురవేసిందని తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ నందు ఎస్.గగన 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించినట్లు తెలిపారు. బై.పి.సి గ్రూప్ నందు ఆర్.అక్షిత 440 మార్కులకు గాను 433 మార్కులు, ఎం.ఇ.సి గ్రూ ప్ నందు హెచ్. అనూతంద్రాల్ 500 మా ర్కులకు గాను 448 మార్కులు, సి.ఇ.సి గ్రూప్ నందు ఎం.విజయ్ 50 0 మా ర్కులకు గాను 463 మార్కులు సాధిం చారని తెలిపారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎం.పీ.సీ గ్రూప్ నందు యు. చరణ్ తేజ్ , బి.ఎం సురేఖ 1000 మార్కులకు గాను 971 మార్కులు,బై.పి.సి గ్రూ ప్ నందు ఎస్.నవ్య 1000 మార్కులకు గాను 978 మార్కులు, ఎం.ఇ.సి గ్రూపు నందు పి.ఆయుష్ పవార్ 1000 మార్కులకు గాను 943 మార్కులు, సి.ఇ.సి గ్రూపు లో ఎం. ధనంజయ 1000 మార్కులకు గాను 940 మార్కులు సాధించారని తెలిపారు.ఈ సంద ర్బ ంగా బి.సి.ఎన్ విద్యా సంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ , చైర్ పర్సన్ శాంతా నాగరాజు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించిన విద్యార్థులను వారి తల్లి,తండ్రులను ,అధ్యాప కులు అభినందించారు.

# చంద్రన్న పాలన కోసం తెలుగుదేశం పార్టీ



## తెలుగుదేశం నేత బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 33 ,34,35వ వార్డులలో ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న శ్రీకాళహస్తి భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే బొజ్జల గోపాలన్న పాలన కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసా గిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగింది. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున శ్రీకాళహస్తి నియో జకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, మిన్నల్ రవి, అర్ముగం,హరిబాబు, పెటా బాలాజీ, యం యస్ రెడ్డి ,దొరబాబు,ఈశ్వర్ రెడ్డి,వెంకటరమణ, కుమార్, హరి, మణి,ఆనంద్ గౌడ్,మల్లయ్య, దానంజయులు, మురళి, శివారెడ్డి, పురుషోత్తం, బాలాజీ,చిన్న బీజేపీ నాయకులు కండ్రిగ ఉమ,అమర్నాథ్ జనసేన నాయకులు మాధవ మహేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు ద ర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిల్ కుమార్ సింగల్, సుప్రీం కోర్ట్ జడ్జ్ సిటీ రవికుమార్, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ , చీఫ్ విప్ ప్రసాద్ రాజు, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి , సుప్రీం కోర్టు జడ్జ్ సంజయ్ కరోల్ , ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనన్ , తెలంగాణ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మద్యపానం నిషేధంతో జగన్ లక్ష కోట్లు లూటీ




**రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్,**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** జగన్ లక్ష కోట్లు మద్యపానంతో లూటీ చేశారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేశ్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. 2019 ఎన్నికల ముందు జగన్ రెడ్డి అంచలంచలుగా మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని మహిళలకు మాట ఇచ్చి ఎన్నికలలో గెలిచిన తర్వాత మహిళ లకు మోసం చేస్తూ కల్తీ మద్యం, ఆరోగ్యానికి హానికరమైన మద్యం తయారుచేసి విచ్చలవిడిగా వైసిపి ప్రభుత్వం గల్లీ గల్లీలో మద్యం షాపులు తెరిపించి పేద వాళ్ళ జీవితాలతో ఆడుకొని యువతను నాశనం చేసింది. గత ప్రభుత్వంలో కొన్ని సర్వేల ప్రకారం 31 శాతం మద్యం సేవించే వారు ఉండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 34. 5% మద్యం ఏరులై పారించిన దుర్మార్గమైన పరిపాలన వైసీపీ పార్టీది ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేసి జే బ్రాండ్ల ద్వారా మద్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు ద్వారా వచ్చిన డబ్బంతా తాడేపల్లి తరలింది ఇలా మహిళల తాళిబొట్లు తెంచి ధనార్జనే ధ్యేయంగా జే బ్రాండ్ల అమ్మకాల ద్వారా దోచుకున్న లక్ష కోట్ల డబ్బును త్వరలో జరిగే ఎన్నికలలో పంపిణీ చేసి దొడ్డిదారిన గెలవాలనే జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పు ఆలోచనలను, కుట్రలను ప్రజలు తిప్పి కొడుతారు ఆంధ్రప్రదేశ్లో ఈ అక్రమ మద్యం అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం సుమోటోగా కేసులు పెట్టి సిబిఐ ఎంక్వయిరీ వేసి ప్రజల ధనమాన ప్రాణాలతో ఆడుకున్న ఈ వైసీపీ ప్రభుత్వ నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీద్వారా డిమాండ్ చేస్తున్నాము మీడియా ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను, ఎంపీ అభ్యర్థిని గెలిపించి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, ఆర్థిక పరిస్థితులను, కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాము, చిత్తూరు జిల్లాలో వైసీపీ మంత్రులు కమిషన్లకు కక్కుర్తి పడి అక్రమమద్యాన్ని, విషతుల్యంతో కూడిన మధ్యాన్ని, అమ్మడానికి లైసెన్స్ లు ఇచ్చి ప్రోత్సహించడం సిగ్గుచేటు అలాంటివారు ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని టిడిపి నాయకులు విమర్శించారు . ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజవర్గ బీసీల అధ్యక్షుడు ధరణి, ఎస్ఆర్ పురం మండలం ప్రధాన కార్యదర్శి దాము, నగర పార్టీ యూనిట్ ఇన్చార్జి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై ప్రజలకు అవగాహన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని బోయ వీధి నందు వడదెబ్బ నివారణ చర్యలు ఫ్రైడే పై అవగాహన ఇంటింటికి కల్పించడం జరిగినది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ వడదెబ్బ పైన అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వారు గుండె జబ్బులు చక్కెర వ్యాధి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు. తప్పక నివారణ చర్యలు తీసుకోవాలని అలాగే 11 గంటల పైన మధ్యాహ్నం నాలుగు గంటల లోపు ఎండలు తిరగకూడదని ఇంటిపట్టున ఉండి ప్రతి రెండు గంటలకు ఒకసారి మంచినీరును తీసుకోవాలని అలాగే తప్పనిసరి పరిస్థితులలో బయటకు వెళ్లాలంటే తప్పక నల్లని గొడుగు గాని టోపీ గాని పెట్టుకొని బయటికి వెళ్లాలని అలాగే బయట నుండి ఇంటికి వచ్చిన తర్వాత వచ్చిన వెంటనే చల్లని నీరు తీసుకోకూడదని కొద్దిసేపు అయిన తర్వాత కూర్చుని నెమ్మదిగా త్రాగాలని శరీరంలో చెమట పట్టకపోవడం శరీర ఉష్ణోగ్రత పెరగడం అలసటగాఉండును. ఇటువంటి లక్షణాలు కనపడిన వెంటనే దగ్గరలోని ఆసుపత్రిని సందర్శించాలని ఆరోగ్య కార్యకర్తకు కానీ ఆశాను గాని సమాచారం అందించాలని సూచించడం జరిగినది. శరీరంలో ఉష్ణోగ్రత తగ్గి వేడి పెరగడం వలన మెదడులో ఉష్ణోగ్రతను నియంత్రించే హైపోతలామస్ దెబ్బ తినడం వలన వడదెబ్బ వచ్చే అవకాశం ఉన్నది. శరీరంలో సోడియం క్లోరైడ్ శాతం నీటి నిష్పత్తి వడదెబ్బ వచ్చే అవకాశం ఉన్నది. కావున అందరూ రెండు మూడు గంటల ఒకసారి తప్పక రెండు గ్లాసుల నీటిని తీసుకోవాలని అలాగే ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఇంటిలోనే తయారు చేసుకుని వాడాలని చెప్పడం జరిగినది. ఇందులో భాగంగా వైద్యాధికారి నిరంజన్ కుమార్, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది హారతి, రాజేశ్వరి, మంజుల, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ నాయకులు టీడీపీలో చేరిక




**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం కాసరం పంచాయితీ కొండరాజు పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, సంద్ర మహేష్ నాయుడు, గాలి ధనంజయల్ నాయుడు, గాలి రమేష్ నాయుడు, అదే గ్రామానికి చెందిన వాలంటరీ కుటుంబంలో వెంకట రమణయ్య, సన్మారు వర్ధన్, ఆరో వార్డు నెంబర్, కనుమూరి వెంకటయ్య, తదితరులు, వైయస్సార్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు తొట్టంబేడు పార్టీ అధ్యక్షులు, గాలి మురళి నాయుడు వారి ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో కాసరం టిడిపి నాయకులు, చింతపట్ల భాస్కర్ నాయుడు , చోడారం చంద్రారెడ్డి రమాదేవి, చెన్ను, రాఘవులు యాదవ్, సన్ రా బాలయ్య నాయుడు భాస్కర్ నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు హరి నాయుడు, ఎస్ గణేష్ నాయుడు, రాజేష్ నాయుడు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### దాసుకుప్పం సబ్స్టేషన్ పరిధిలో

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**సత్యవేడు, మేజర్ న్యూస్**

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఏప్రిల్ 13వ తేదీన( రేపు) విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు స్థానిక వి ద్యుత్తు ఇంచార్జ్ ఏఈ రాజ్ కిరణ్ పేర్కొన్నా రు.ఇందులో భాగంగానే సబ్ స్టేషన్ పరిధిలోని దాసు కుప్పం, చెన్నేరి,పుదుకుప్పం,సీతారాంపేట,ఆంబాకం,మధనంజేరి, సిరణంభూదురు,పేరడం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.విద్యుత్ తీగల సమీపంలోని చెట్లు తొలగింపు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు తదితర కారణాల వల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఆయన చెప్పారు.శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న కారణంగా గృహ,వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరూ దీన్ని గమనించాలని ఆయన కోరారు.

# వేద కళాశాలలో నూతన భవనం ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వేద విద్యార్థులు సంధ్యావందనం, అనుష్ఠానం, అగ్నికార్యం సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన భవనాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కులపతులు ఆచార్య రాణీ సదా శివమూర్తి మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహంతో టీటీడీ ఈవో సహకారంతో సంధ్యావందన శాలా నిర్మాణం చేపట్టామన్నారు. విద్యార్థులందరూ ప్రతినిత్యం వారి దైనందిన కృత్యమైన సంధ్యావందనం అనుష్ఠాన అగ్నికార్యాదులు ఈశాలలో ఆచరించి విద్యార్థులు వారి దినచర్యను ప్రారంభించాలని, లోకహితం ప్రజాహితము పరమావధిగా విద్యార్థులు జీవన విధానం ఉండాలని తెలిపారు. భవనం ప్రారంభానికి ముందుగా ద్వారపూజ, గణపతి పూజ, నవగ్రహ పూజ, వాస్తు పూజ, వాస్తు హోమలను చేపట్టి పూర్ణాహుతి చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ రాధా గోవిందత్రిపాఠి, అకాడమిక డీన్ ఆచార్య గోలి సుబ్రహ్మణ్య శర్మ గఇంజనీరింగ్ విభాగం ఈఈ మల్లికార్జున ప్రసాద్, డీఈ మదనమోహన్, ఏఈ వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి విశ్వవిద్యాలయ డీన్స్, విభాగాధ్యక్షులు సిబ్బంది అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**రేపువేద విజ్ఞానపీఠాల స్నాతకోత్సవం....** వేద విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో నడుప బడుతున్న వేద విజ్ఞానపీఠాలైన ధర్మగిరి నల్గొండ పాఠశాలలో వేదాలలో 12 సంవత్సరాలు విద్యను, ఆగి పౌరోహి త్యాలలో 8 సంవత్సరముల విద్యను పూర్తిచేసిన విద్యార్థుల స్నాతకోత్సవం శనివారం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం వేద విశ్వవిద్యాలయం కులపతులు రాణీ సదాశివమూర్తి అధ్యక్షతన విశ్వవిద్యా ల యంలో నూతనముగా నిర్మించిన సంధ్యావందనం శాలలో జరుగునుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా టిటిడిఈఓ ధర్మ రెడ్డి వేద విజ్ఞాన పీఠాల ప్రిన్సిపల్ పాల్గొనున్నారు.

## తెలుగుదేశం, బీజేపీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చిలకవారి కండ్రిగ గ్రామానికి చెందిన టీడీపీ, బీజేపీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో ఏ మనోహర్, ముని వెంకటయ్య,డి బాబు, శ్రీనివాసులు, డి పురుషోత్తం,డి వెంకటేష్, తిరుపాల్, కృష్ణయ్య, సుందర్రాజు, బి వెంకటరమణయ్య వారి అనుచరులకు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసు లు, మండల అధ్యక్షులు ఉన్నం వాసుదేవ నా యుడు,బోర్డు మెంబర్ భాస్కర్, చంగల్ రాయులు,సింగిల్ విండో చైర్మన్ మనీ నాయుడు, సుబ్బయ్య, గంగాధరం, తదితరులు పాల్గొన్నారు.

### షాలినీపై దాడి చేసిన వారిని శిక్షించండి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీ ఈశ్వరయ్య కాలనీ అంగన్వాడి కార్యకర్త బేబీ షాలినీపై దాడికి పాల్పడ్డ అధికార పార్టీ నేతలపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు, ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంగన్వాడీ కార్యకర్త బేబీ షాలినీని శుక్రవారం ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. ఆమెపై అధికార పార్టీ నేతలు దాడి చేసిన తీరును తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. గంధం మణి, రాజా, వెలివేంద్రం, గురునాథం, ఏఐటియూసి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఐ.ఆర్.ఎం విద్యార్థులు ప్రతిభ




**కుప్పం,మేజర్ న్యూస్:** శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో కుప్పం పట్టణంలోని ఐ.ఆర్.ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయడంకా మ్రోగించారని కళాశాల చైర్మన్ బి.యం దయానిధి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎం.ఇ.సి గ్రూపు నందు ఎస్. పూజ 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించినట్లు తెలిపారు.ఎం.పీ.సీ గ్రూపుకు చెందిన హాసిని రావ్ 980 మార్కులు , బై.పి.సి గ్రూపు కు చెందిన ఎస్.వినోద్ 944 మార్కులు, సి.ఇ.సి గ్రూపు కు చెందిన ఎం.భవ్య 929 మార్కులు మొదటి సంవత్సరం ఎం.పీ.సీ గ్రూపు ఎన్. శ్రీయ 449 మార్కులు, ద్వితీయ సంవత్సరం సి.ఇ.సి గ్రూపు టీ. ప్రవళిక 450 మార్కులు, మొదటి సంవత్సరం బై.పి.సి కి చెందిన ఎస్. మేఘన 392 మార్కులుతో కుప్పం టౌన్ లోనే మొదటి గా నిలిచినట్లు కళాశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఇంతటి ఘన విజయానికి కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మి దేవి అభినందించారు.ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్ధిని, విద్యార్థులను ప్రోత్సహించిన తల్లి తండ్రులను కళాశాల చైర్మన్ బి.యం.దయానిధి పుష్ప గుచ్చంతో అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఎల్ ఎన్ ప్రభంజనం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల్లో ఎక్కువ మంది పాసైనట్లు కళాశాల డైరెక్టర్లు దిలీప్ కుమార్, ధనంజయ రెడ్డి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 456, 470- ఢిల్లీ, ఐశ్వర్య, బద్రీనాథ్ 452, బైపీసీలో హారిక 401, సీఈసీ సిద్ధార్థ శర్మ469, మొదటి స్థానంలో నిలిచారు, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ చాందిని,977, బైపీసీలో యువాంజలి 952, మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లు పురుషోత్తం వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ హర్షం తెలిపారు.





## వలంటరీగాకంటే జగనన్న సైనికులుగా పనిచేస్తాం..

**- చంద్రగిరిలో 22 మంది వలంటీర్లు రాజీనామా**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** పది మందికి సాయం చేయలన్న ఆలోచన ఎంత మందికి వచ్చిన అలా చేసే అవకాశం కొంత మందికి మాత్రమే వస్తుంది. జగనన్న అధికారంలోకి రాగానే మా అందరికీ అలాంటి అవకాశమే ఇచ్చారు.. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తూ ఎంతో మంది పెద్దల దీవెనలు పొందిన తమకు ఎన్నికల నిబంధనలు అడ్డంపెట్టి దూరం చేయడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాం.. ఇకపై వలంటీర్లుగా కంటే జగనన్న సైనికులుగా పనిచేసి తమకు వాలంటరీ ఉద్యోగం ఇచ్చిన జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తామంటూ పలువురు వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. చంద్రగిరి పట్టణం ఒకటవ సచివాలయ పరిధిలోని 23 మంది వలంటీర్లకు గాను 22 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఆ ఒక్కరు అందుబాటులో లేకపోవడంతో శనివారం రాజీనామా చేస్తారని సహచర వాలంటీర్లు చెబుతున్నారు. వలంటీర్లందరూ తమ రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో సూర్య సాయికి అందజేసి తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని కోరారు. అనంతరం చంద్రగిరి దాసరి వీధిలో ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మిని 22 మంది వాలంటీర్లు కలిశారు. తాము తమ పదవులకు రాజీనామా చేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపు కోసం కష్టపడతామని ఆమెకు స్పష్టం చేశారు. దీంతో చెవిరెడ్డి లక్ష్మి ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించి మరోసారి జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ వలంటరీ పదవులు అన్నీ తిరిగి ఇప్పించే బాధ్యత మోహిత్ రెడ్డి తీసుకుంటారని ఆమె ధైర్యం చెప్పారు. అనంతరం చెవిరెడ్డి లక్ష్మి రాజీనామాలు చేసిన ప్రతి వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాజీనామ చేసిన వలంటీర్లు అందరూ వారి పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరిని ఓటు వేసేందుకు తీసుకురావాలని, ప్రతి ఒక్కరిచే ఫ్యాను గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. మీ త్యాగం ఎప్పటికీ మరిచిపోమని, అందరినీ ఆదుకుంటామని ఆమె మరోసారి హామీ ఇచ్చారు. గత నాలుగున్నర సంవత్సరం ముందు వలంటీర్లుగా సీఎం జగన్మోహన్ రెడ్డి తమకు ఉద్యోగాలు ఇచ్చారని, ఎన్నికల కోడ్ బూచిగా చూపించి తమను టీడీపీ నాయకులు భయభ్రాంతులకు గురి చేయడం తట్టుకోలేక తమ పదవులకు రాజీనామా చేశామని వెల్లడించారు.

## మద్యపాన నిషేధంతో జగన్ రూ.లక్ష కోట్ల లూటీ!

**- చిత్తూరు టీడీపీ నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**చిత్తూరుసిటీ, మేజర్న్యూస్:** జగన్ లక్ష కోట్లు మద్యపానంతో లూటీ చేశారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేశ్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. 2019 ఎన్నికల ముందు జగన్‌రెడ్డి అంచలంచలుగా మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని మహిళలకు మాట ఇచ్చి ఎన్నికలలో గెలిచిన తర్వాత మహిళలకు మోసం చేస్తూ కల్తీ మద్యం, ఆరోగ్యానికి హానికరమైన మద్యం తయారుచేసి విచ్చలవిడిగా వైసిపి ప్రభుత్వం గల్లీ గల్లీలో మద్యం షాపులు తెరిపించి పేద వాళ్ళ జీవితాలతో ఆడుకొని యువతను నాశనం చేసింది. గత ప్రభుత్వంలో కొన్ని సర్వేల ప్రకారం 31 శాతం మద్యం తాగేవారు ఉండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 34.5% మద్యం ఏరులై పారించిన దుర్మార్గమైన పరిపాలన వైసీపీ ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేసి జే బ్రాండ్ల ద్వారా మద్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు ద్వారా వచ్చిన డబ్బంతా తాడేపల్లి తరలింది ఇలా మహిళల తాళిబొట్లు తెంచి ధనార్జనే ధ్యేయంగా జే బ్రాండ్ల అమ్మకాల ద్వారా దోచుకున్న లక్ష కోట్ల డబ్బును త్వరలో జరిగే ఎన్నికలలో పంపిణీ చేసి దొడ్డిదారిన గెలవాలనే జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పు ఆలోచనలను, కుట్రలను ప్రజలు తిప్పికొడుతారు ఆంధ్రప్రదేశ్లో ఈ అక్రమ మద్యం అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం సుమోటోగా కేసులు పెట్టి సిబిఐ ఎంక్వయిరీ వేసి ప్రజల ధనమాన ప్రాణాలతో ఆడుకున్న ఈ వైసీపీ ప్రభుత్వ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీద్వారా డిమాండ్ చేస్తున్నాము మీడియా ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం, త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం జనసేన బిజెపిల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను, ఎంపీ అభ్యర్థిని గెలిపించి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, ఆర్థిక పరిస్థితులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాం. జిల్లాలో వైసీపీ మంత్రులు కమిషన్లకు కక్కుర్తి పడి అక్రమమద్యాన్ని, విషతుల్యంతో కూడిన మధ్యాన్ని, అమ్మడానికి లైసెన్స్ లు ఇచ్చి ప్రోత్సహించడం సిగ్గుచేటు అలాంటివారు ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని టిడిపి నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజవర్గ బీసీల అధ్యక్షుడు ధరణి, ఎస్ఆర్ పురం మండలం ప్రధాన కార్యదర్శి దాము, నగర పార్టీ యూనిట్ ఇన్చార్జి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవత పెద్దపులి గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**పలమనేరు, మేజర్న్యూస్:** రూరల్ మండలంలోని మొరం గ్రామంలో



ఉన్న గ్రామ దేవత పెద్దపులి గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ, జనతా బజార్ అధ్యక్షులు ఆర్వి సుభాష్ చంద్రబోస్ హాజరైనారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపులి గంగమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేవెంకటే గౌడ జన్మదిన సందర్భంగా అక్కడే ఉన్న నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పవన్, చెంగారెడ్డి, విశ్వనాథరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గజేంద్ర, నవీన్, శ్యామ్ సుందర్ రాజ్, భాస్కర్ రెడ్డి, నాగభూషణం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రోగులకు అర్థమయ్యే విధంగా వారి ఆరోగ్యాన్ని ఎలా సంరక్షించుకోవాలో స్విమ్స్ వైద్యులు అవగాహన కల్పించారు. స్విమ్స్ శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఓపిడి బ్లాక్ లోని పద్మావతి ఆడిటోరియంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ రిజిస్ట్రార్ డాక్టర్. అపర్ణ ఆర్ బిట్లా, ప్రిన్సిపాల్ డాక్టర్. ఉషా కళావత్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రామ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగధిపతి. డాక్టర్. నాగరాజ్ జ్యోతిని ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్. నాగరాజ్ మాట్లాడుతూ 1948లో, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించిందని, 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించిందన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్యం దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఉన్న అంశాలపై ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించేటట్లు ఈ సంస్థ చూస్తుందని తెలియచేశారు. సిమ్స్ డైరెక్టర డాక్టర్ ఆర్వి కుమార్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న స్విమ్స్ వైద్య అధికారులు

అనంతరం ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్. పుణీత్, డాక్టర్. గణేష్, డాక్టర్. ప్రభంజన్ కుమార్, డాక్టర్. అమ ర్నాథ్, డాక్టర్. భార్గవ్, డాక్టర్. శ్రీ హరి రావు, డాక్టర్. సురేఖ, డాక్టర్. ప్రవల్లిక, మెడికో సోషల్ వర్కర్ ఎన్ వి ఎస్ ప్రసాద్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రోగులకు అర్థమయ్యే విధంగా వారి ఆరోగ్యాన్ని ఎలా సంరక్షించుకోవాలి ఒక వేళ ఏదైనా వ్యాధుల బారిన పడితే దీనిని ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు వైద్యులు, డాక్టర్. అంజు డి అదే, డాక్టర్. సుజిత్ కుమార్, డాక్టర్. రవిశంకర్, డాక్టర్. చంద్ర శేఖర్, డాక్టర్. విశ్వేశ్వర రావు, డాక్టర్. ప్రత్యూష, డాక్టర్. లలిత్, డాక్టర్. ఐశ్వర్య, డాక్టర్. భవాని పేషెంట్స్ స్విమ్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం బీసీలకు

## అనేక సంక్షేమ పథకాలు అందించింది

**- బడుగు బలహీన వర్గాలకు టీడీపీ అండగా నిలిచింది - ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు**

**చంద్రగిరి, మేజర్న్యూస్:** రాష్ట్రానికి. ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నాని ని చిత్తూరు జిల్లా బిజెపి ఎంపీగా దగ్గు ముళ్ళ ప్రసాద్ రావులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ, బీజేపీ జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో శుక్రవారం.తెలుగు దేశం, బిజెపి, జనసేనపార్టీల ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి దగ్గు ముళ్ళ ప్రసాద్ రావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, చంద్రగిరి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, బీసీ మండల అధ్యక్షులు మనీ యాదవ్, టిడిపి నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సభలో వారు మాట్లాడరు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలోరాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నియంత పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులివర్తి నానిని అత్యంత మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని కోరారు.

## పెంగరగుంట పంచాయతీలో 55 కుటుంబాలు టీడీపీలో చేరిక

**పలమనేరు, మేజర్న్యూస్:** రూరల్ మండలం పెంగరగుంట పంచాయతీ పరిధిలోని పెంగరగుంట ఇందిరానగర్, తావడపల్లి, గ్రామాలకు చెందిన 55 కుటుంబాల వారు శుక్రవారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో పెంగరగుంట వైఎస్ సర్పంచ్ ఈశ్వరి రాము, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, వార్డు మెంబర్లు పవిత్ర వెంకటేష్, నాగరాజు, తావడపల్లి వాలంటీర్ ధనలక్ష్మితో, పెంగరగుంట, ఇందిరానగర్, ముసలిమడుగు, కోతిగుట్ట గ్రామాలకు చెందిన పలువురున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజురెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు, మల్లిశ్వర్‌రెడ్డి, రామచంద్ర,రామామూర్తి నాయుడు, స్వతంత్ర బాబు, జయరామయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మూడోవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ చదవుతున్న శాంతిపురం మండలానికి చెందిన ఎమ్.హేమాద్రి విద్యార్థి గత కొద్దీ రోజులుగా లుకేమియా వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ వ్యాధి నివారణకు బెంగళూరులోని ప్రముఖ వైద్య ఆసుపత్రి నందు చికిత్స తీసుకొంటున్న ఆతని చికిత్సకు అధిక మొత్తంలో ఖర్చు చేయవలసిన ఉన్న నేపథ్యంలో ఈ విషయాన్ని అతని తల్లి తండ్రులు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళడంతో బీసీఎన్ విద్యా సంస్థల యాజమాన్యం స్పందించి విద్యార్థులు, ఆధ్యాపకులు, విభాగధిపతులు, అధ్యాపకేతర బృందం, యాజమాన్యం కలిపి సుమారు ఒక లక్ష్య ఇరువై వేల రూపాయల మొత్తాన్ని సేకరించి కళాశాల వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డా.సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.భాస్కరన్, సిఎస్ఇ విభాగాదిపతి డా. లోకేష్‌లు అందరూ కలసి వసూలైన మొత్తాన్ని విద్యార్థి తల్లి తండ్రులకు అందజేసారు. భగవంతుని కృపతో హేమాద్రి తొందరగా కోలుకోవాలని అందరూ ఆశా భావం వ్యక్తం చేశారు.

# టీడీపీ పాలనలోనే ముస్లింల సంక్షేమం



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో టీడీపీ పాలనలోనే ముస్లింల సంక్షేమం సాధ్యమవుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సీతాపతి తెలిపారు. శుక్రవారం వారు పట్టణంలోని ఇందిరానగర్ లో శంఖారావం కార్యక్రమంలో పాల్గొని సూపర్ సిక్స్ కార్యక్రమాలను ఇంటింటా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీలకు ఎటువంటి మేలు జరగక పోగా, వారికి రక్షణ లేక పోయిందన్నారు. ముస్లింలలో వైసీపీ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉండటంతో, వైసీపీ నేతలు టీడీపీ బీజేపీ తో పొత్తు పెట్టుకోవడం పై రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎన్డీయే కూటమి లో ఉన్న టీడీపీ ప్రభుత్వం ముస్లింలకు అండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందన్నరు. వైసీపీ అధికారంలోకి రాగానే అవన్నీ రద్దయ్యాయన్నారు. ముస్లింలు తిరిగి ఆర్థికంగా ఎదగాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలన్నారు. కుప్పంలో చంద్రబాబు కు భారీ మెజారిటీతో విజయం అందించాలని వారు కోరారు.

# క్లబ్ ఆవరణలో చెత్తాచెదారం తొలగింపు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో రిక్రియేషన్ క్లబ్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, టీకే షణ్ముగం, రాంబాబు ఆధ్వర్యంలో చెత్తాచెదారం ఉన్న దానినిజెసిబి సహాయంతో తీసివేశారు. రానున్న రోజుల్లో రిక్రియేషన్ క్లబ్ నూతన భవనం కూడా కట్టడానికిప్రయత్నిస్తున్నారు. ఖాళీ ఉన్న ప్రదేశంలో రేకుల షెడ్డు నిర్మించి వాహనాలు నిలుపుకొనుటకు ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం వలన క్లబ్ మరింత అభివృద్ధి చెందుతుందని క్లబ్ మెంబర్లు పేర్కొన్నారు.



# వడదెబ్బపై అవగాహన సదస్సు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో నగర పాలక సంస్థ పరిధిలో వడదెబ్బ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంతో నగరపాలక పరిధిలోని అన్ని వార్డుల్లో వార్డు ఆరోగ్య కార్యదర్శుల ఆధ్వర్యంలో వడదెబ్బ, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎన్ఎంలు సూచించారు. ప్రధానంగా మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో ఆరు బయట పనులు చేయరాదన్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు పగటి సమయం వీలైనంతవరకు ఇళ్లలోనే ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, పనులు చేసేవారు నీడలో చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది

ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. వడదెబ్బ లక్షణాలపై అవగాహన కల్పించారు. మురకంబట్టులో జరిగిన కార్యక్రమంలో సీఎంఎం గోపి, ఏఎన్ఎం సునిత, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# షర్మిల సభను విజయవంతం చేయండి

**- పోతుగుంట రాజేష్ నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మతతత్వ బీజేపీ పాలనలో మునిగిపోతున్న భారత నావను కాపాడాలంటే మార్పు అనివార్యమని, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇండియా కూటమి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోతుగుంట రాజేష్‌నాయుడు అన్నారు. స్థానిక గోపాలవనంలోని పోతుగుంట నివాసంలో శుక్రవారం ఇండియా కూటమి మిత్రపక్షాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 14వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ సభను జయప్రదం చేయాలని మీడియా ముఖంగా ఆయన



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి పి రాజేష్ నాయుడు

పిలుపునిచ్చారు. నా తండ్రి పోతుగుంట గురవయ్య నాయుడు టిడిపికి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారు. మచ్చలేని నాయకుడిగా, అజాత శత్రువుగా కీర్తి గడించిన నా తండ్రికి టిడిపి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వడంలో విస్మరించిందని వాపోయారు. తండ్రి ఆశయాల సాధనల కోసం వైద్య వృత్తిని, వ్యాపారాలను వదులుకొని రాజకీయాల్లోకి అడుగు పెట్టాననీ, నాకు కూడా నాకు కూడా టిడిపి అధిష్టానం మొండి చెయ్యి చూపిందని విచారం వ్యక్తం చేశారు. విద్యావంతుడిగా, యువకుడిగా శ్రీకాళహస్తి రాజకీయాల్లో, అభివృద్ధిలో తాను మార్పు కోరుకుంటున్నాననీ, ఆ మార్పు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి హస్తం గూటికి చేరినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం నాకు అప్పన్న హస్తం అందించి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, వైఎస్ షర్మిల, చింతా మోహన్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ స్థానాన్ని లిఖించుకుంటానంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో దేశ, రాష్ట్ర ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ను గెలిపించాలనీ, మార్పును స్వాగతించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసులు, చిరంజీవి, కూలి రవి, సీపీఎం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, సీపీఐ నాయకులు జనమాల గురవయ్య, మించల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆర్‌కె విద్యార్థుల ప్రభంజనం

**- ప్రిన్సిపాల్ రమేష్ బాబు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇంటర్ విద్యా మండలి శుక్రవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాలలో స్థానిక రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపుల యందు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు జూనియర్ ఎంపీసీ 470 మార్కులకుగాను గుణశ్రీ 464, కె ముంతాజ్ 461, హేమంత్ కుమార్ 457, రోహిత్ 457, ప్రియ 455, భావన 451, కీర్తన 450 సాధించారు. జూనియర్ బైపీసీ 440 మార్కులకు గాను ఎ సుమలత 424, జువేరియా 416, అఫ్రిన్ 415, స్వీటీ 411 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీ 1000 మార్కులకు గాను



ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపక బృందం

కె మౌనిక 984, సుస్మిత 984, హంసవేణి 984, దీక్షిత 984, రజియబాను 982 మార్కులు సాధించారు. సీనియర్ ఎంఈసీ 1000 మార్కులకు గాను ఎం చేతన 980, తేజశ్విణి 967, భవ్య 958, హేమంత్ 950 మార్కులు సాధించారు. జూనియర్ ఎంఈసీ 500 మార్కులకు గాను కె పవిత్ర 481, మోహనదుర్గ 472, హితేష్ 469, అంజుం 466, హర్ష 465 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీ 1000 మార్కులకు గాను లోహిత ప్రియ 954 మార్కులు సాధించారు. తమ కళాశాలలో ప్రతి సంవత్సరం అన్ని గ్రూపుల నందు విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధిస్తున్నారని కళాశాల ప్రిన్స్‌పాల్ ఎం రమేష్‌బాబు తెలిపారు. విద్యార్థులను కళాశాల కరస్పాడెంట్ బద్రినారాయణ, అధ్యాపకులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# జాతర్లు, ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో జాతర్లు, ఎన్నికల ప్రచారాలకు సంబంధించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తహశీల్దార్ పుష్పకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 171- గంగాధర్ నెల్లూరు శాసనసభ(ఎస్సీ) నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఆరు మండలాల పరిధిలో జరుగు జాతర్లు, ఊరేగింపులకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి, 171- గంగాధర నెల్లూరు వారి ద్వారా అనుమతి తీసుకోనవలెనని ఆదేశించడం అయినది. అట్లు ఊరేగింపులు, జాతర్లు నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి కింద చర్యలు తీసుకుంటామన్నారు.



వైకాపాలో చేరుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

## తెలుగుదేశం, బీజేపీ నుండి వైకాపాలోకి వలసలు

**- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చిలకవారి కండ్రిగ గ్రామానికి చెందిన టీడీపీ, బీజేపీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో ఏ మనోహర్, ముని వెంకటయ్య,డి బాబు, శ్రీనివాసులు, డి పురుషోత్తం, డి వెంకటేష్, తిరుపాల్, కృష్ణయ్య, సుందర్రాజు, బి వెంకటరమణయ్య వారి అనుచరులకు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఉన్నం వాసుదేవ నాయుడు,బోర్డు మెంబర్ భాస్కర్, చంగల్ రాయులు, సింగిల్ విండో చైర్మన్ మనీ నాయుడు, సుబ్బయ్య, గంగాధరం పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరిక

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కాసరం పంచాయతీ కొండరాజు పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, సంద్ర మహేష్ నాయుడు, గాలి ధనంజయల్ నాయుడు, గాలి రమేష్ నాయుడు, అదే గ్రామానికి చెందిన వాలంటరీ కుటుంబంలో వెంకట రమణయ్య, సన్మూరు వర్ధన్, ఆరో వార్డు నెంబర్, కనుమూరి వెంకటయ్య, తదితరులు, వైయస్సార్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు తొట్టంబేడు పార్టీ అధ్యక్షులు, గాలి మురళి నాయుడు వారి ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో కాసరం టిడిపి నాయకులు, చింతపట్ల భాస్కర్ నాయుడు , చోడారం చంద్రారెడ్డి రమాదేవి, చెన్ను, రాఘవులు యాదవ్, సన్ రా బాలయ్య నాయుడు భాస్కర్ నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు హరి నాయుడు, ఎస్ గణేష్ నాయుడు, రాజేష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## చెంబేడులో మెరిసిన ఆణిముత్యం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చెంబెడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఓ విద్యా ఆణిముత్యం మెరిసింది. చెంబేడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు విద్యా కమిటీ చైర్మన్ పుట్టు యోగిశ్వరయ్య కుమార్తె పుట్టు ప్రణతి ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించింది. శ్రీకాళహస్తి పట్టణంలో ఎంజీఎం విద్యాసంస్థలో ఇంటర్మీడియట్ ఎం. పీ.సీ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసించి పరీక్షలు రాయగా శుక్రవారం వెలువడిన ఫలితాల్లో 470 మార్కులు గాను 458 మార్కులతో మొదటి ర్యాంక్‌లో నిలిచింది. ఈ సందర్భంగా ఆమె తల్లితండ్రులు గ్రామంలోని పెద్దలు పలువురు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విద్యాభ్యాసం అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆమెను కోరారు. ఈ సందర్భంగా ఆమె తల్లితండ్రులు అనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మట్టిలో మాణిక్యం జయేష్ రంజన్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సామాన్య కుటుంబంలో జన్మించి ఇంటర్ పరీక్షల్లో 1000 మార్కులకు 961 మార్కులు సాధించడంతో వెదురుకుప్పం మండలం మిట్టూరు గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వై జయేష్ రంజన్ ఇంటర్ ఎంపీసీ గ్రూపు తీసుకుని అత్యధిక మార్కులు సాధించినట్లు తల్లిదండ్రులు వై శేఖర్, అమ్ములు తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ 6వ వార్డులో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచారు. 7వ వార్డుకు చెందిన యువత సుమారు 30 మంది ఈరోజు ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నరు. వైకాపాల చేరిన వారు గుణ, షాహిద్, ఖాదర్, కిరణ్, ముని, వేద, ముని రాజశేఖర్, శివ, హేమాద్రి, సాయి, హరీష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మెన్ మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, జనార్ధన్ రావు జై పవర్, లోకేష్ యాదవ్, పగడాల రాజు, ప్రభాకర్, వాసు, నారాయణ, లక్ష్మయ్య, వెంకటేష్, జనార్దన్, ఉదయ్, రాజేష్, శ్యామ్, జయ, ముని రత్నం, నాగార్జున, సుబ్రమణ్యం, వెంకటేష్, వెంకట ముని, పార్థసారథి, దీపిక, మురళి, కలతూరు మునిరాజా, కళ్యాణి, ప్రకాష్, సూరి, శివ, రామకృష్ణ, వల్లం గోపి, సుబ్బారావు, చంద్రరాజు, ఆరిఫ్, ఆసిఫ్, అమర్, నాగమ్మ, గపూర్ ,పాలమంగళం రవి, ఆర్కార్డు శేఖర్, రామచంద్రారెడ్డి, ప్రమీలమ్మ, అమాన్, అల్తాఫ్, పవన్, బాబు, వెంకటేష్, కుమార్, నర్సింహులు, పుట్ట హరినాథ్, సుందర్ రామిరెడ్డి, అయూబ్, ఆరిఫ్ హరి, ముని కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ సిరాజ్ బాషా, తిరుకాల మల్లికార్జున్ గౌడ్, గరికపాటి చంద్ర, నాగరాజు,రవి, జయ శ్యామ్, కంఠ ఉదయ్ కుమార్, అన్వర్, గోరా,పసల కృష్ణయ్య, మాతయ్య, మధవయ్య,శివ కుమార్ యాదవ్, సబ్బరాయులు, చిట్టి, ప్రభాకర్, దాము, ఆక్సార్డ్ మధు, చింతమని పాండు, కొట్టే శరవణ, జంలేష, లాల్ బాషా, బాల, జై చంద్రారెడ్డి, అస్లాం, సాగిర బి, ధనలక్ష్మి,పటాన్ ఫరీద్,మున్నా, శ్రీనివాస్ రెడ్డి, అట్ల రమేష్, సందీప్, ఎల్ఐసి చంద్రన్, పూలి రామచంద్ర, సుధాకర్, కొల్లూరు హరి నాయుడు, కొట్టే నరేష్ సురేష్, ఫజల్, శ్రీవారి సురేష్, హంస మనోహర్, అర్కాడ్ శంకర్, మస్తాన్, నరసింహులు ,కామి వెంకటేశ్వర్లు, జయరామయ్య, ఆశ కిరణ, కంచి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విజయం విద్యార్థుల విజయ దుందబి

**విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం.తేజోమూర్తి**



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం నాయుడు, అధ్యాపక బృందం

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన ప్రథమ ద్వితీయ సంవత్సరపు ఫలితాలలో సుందరరాజపురం లోని డాక్టర్ విఐటీ విజయం జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరపు విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందబి మోగించారని విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం. తేజోమూర్తి తెలియచేశారు.ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించినవారు.ఎం.పి.సి నందు 1000 మార్కులకు గాను ఎం. తనుశ్రీ 987,బి జగదీష్ చంద్ర ప్రసాద్ 971,ఎం. విశ్వజిత్ 968 మార్కులు సాధించగా,ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎం.పి.సి గ్రూపు నందు 470 మార్కులకుగాను జి. వైష్ణవి 455, కె. గగన సాయి 453, సాధించారన్నారు. నగరంలోని స్థానిక మిట్టూరు నందు గల విజయం జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎం.పి.సి గ్రూప్ నందు 1000 మార్కులకు గాను ఎం. శృతి 981, ఏ .జ్యోష్ణ 981, పీ రితిక 972, జీకే 970, మార్కులు సాధించారు, బైపీసీ నందు 1000 మార్కులకు గాను పి ఎ అఖిల్ 949, ఎస్ సౌమ్య 936, ఎం ఈ సి నందు వి ముఖేష్ సాయి 958 సిఇసి నందు బి భారత్ 958, కే అఖిల్ 954 సాధించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు. ఎంపీసీ నందు 470 మార్కులకు గాను కే భరత్ 456, కె త్రిష 455, సమీనా 455, ఏ నవ్య 4503 మార్కులు సాధించారు. బైపిసి నందు 500 మార్కులకు గాను వై సుమిత్ర 424, ఎం ఈ సి నందు 500 మార్కులకు గాను తన్మయి 486, సీఈసీ నందు 500 మార్కులకు గాను ఏ జస్టినా 477, ఎన్ ప్రేమ్ కుమార్ 461, ఎస్ యశ్వంత్ 460 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సర ఫలితాలలలో 950 కంటే ఎక్కువ మార్కులు 52 మంది, 900మార్కులు కంటే ఎక్కువ మార్కులు 130 మంది ప్రథమ సంవత్సర ఫలితాలలో 450 కంటే ఎక్కువ మార్కులు 46 మంది. 400మార్కులు కంటే ఎక్కువ మార్కులు 124 మంది విద్యార్థులు సాధించారని, ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి తమ కళాశాలలో అనుసరించే ఉన్నతమైన విద్యా ప్రమాణాలు బోధనా ప్రణాళికలు కారణమని డా. తేజోమూర్తి అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజయం అకడమిక్ ఎగ్జ్యుక్యూటివ్ డైరక్టర్ డా. ఎం. శైలజా మూర్తి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. జీవరత్నం నాయుడు అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విక్రమ్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం



**నాయుడుపేట మేజర్ న్యూస్:** 2024 ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో విక్రమ్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో విద్యార్థి యం. హేమంత్ కుమార్ 464/470 మార్కులు సాధించి స్టేట్ లెవెల్లో 4వ ర్యాంకు, నాయుడుపేట స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి నట్లు విక్రమ్ విద్యాసంస్థల అధి నేత విజయ బాబు రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో విద్యార్థి సుమియా 985/1000 బైపీసీ విభాగంలో విద్యార్థి లాస్య 976/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన విద్యార్థులకు, ఉపా ధ్యాయులకు, విద్యార్థులు తల్లి దండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా దీక్షిత



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న దీక్షిత సెకండ్ ఇయర్ ఫలితాలలో జిల్లా టాపర్‌గా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ బాల సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. శుక్రవారం ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్ష ఫలితాలలో పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని వీరిలో సెకండ్ ఇయర్ చదువుతున్న దీక్షిత ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చిందని ఆయన విద్యార్థిని అభినందించారు. అలాగే దీక్షిత జేఈఈ మైన్స్‌లో 75.59% ఫలితాలు సాధించడం గర్వకారణం అన్నారు. అలాగే కళాశాలలోని అధ్యాపకులు విద్యార్థులు దీక్షితను అభినందించారు.

## శ్మశానం కోసం వినతి పత్రం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని టెంకాయతోపు గ్రామానికి చెందిన గ్రామస్తులు శ్మశానం కోసం వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్ ఆర్‌విఎస్‌వి ప్రసాద్ రావుకు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ టెంకాయ తోపు గ్రామం నందు గతంలో స్మశానానికి దారి ఉండేదని గ్రామస్తులకు ఎలాంటి సమస్య లేకుండా స్మశానం దారిని ఉపయోగించుకుంటున్నారని వారు తెలిపారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్మశాన వాటిక దారిను జెసిపి ద్వారా తొలగించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అరణి గెలుపే లక్ష్యం : టీడీపీ నేతలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కూటమి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ బిసి రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానిక 44 డివిజన్ సుందరయ్య నగర్‌లో అరణి శ్రీనివాసులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు మల కుప్పం శేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావెల సుబ్బరాయుడు, బాలరాజులు, నాగేంద్ర కుమార్, జనసేన నాయకులు మధురై, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో సుడిగాలిలా పర్యటిస్తున్న

# వైకాపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండలంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాల మేరకు నలంగాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్ వైసిపి నాయకులతో కలిసి ఇంటిటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ మళ్ళీ వైసిపికి ఓటు వేసి మళ్ళీ సిఎంగా జగన్మోహన్ రెడ్డిని చేయాలని తిరిగి సంక్షేమ పథకాలు కొనసాగించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ చైర్మన్ మాజీ జడ్పీ చైర్మన్ ఎంబి కుమార్ రాజా మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఎంపీపీ అమరావతి, స్థానిక సర్పంచి ధనంజయ రావు, పాలాక్షిరెడ్డి, ఎంపీటీసీ ఉషశ్రీ, కాగా టిడిపి నుండి వైకాపాలో సుమారు 10 కుటుంబాలు చేరారు సూర్య బాబు మధుసూదన్ రెడ్డి త్యాగపతి చిరంజీవి నరేంద్రబాబు మున్నా బాబు చేరినారు. సుధాకర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృపా శేఖర్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జిల్లా వైయస్సార్ పార్టీ యువత ఉపాధ్యక్షులు కొత్తపలి మహేంద్ర, ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగరాజ, బంగారుపాలెం ఎక్స్ వై సర్పంచ్ రఘు, స్టూడెంట్ విభాగ నాయకుడు, శైలేష్ బాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రఘుపతి రాజు ముబారక్ జగదీష్ రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్భయంగా ఓటు హక్కు నియగించుకునేలా ఏర్పాట్లు

- ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఓటర్లు దైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశపు మందిరం నందు జాయింట్ కలెక్టర్ చిత్తూరు రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, పూతల పట్టు ఆర్ ఓ చిన్నయ్య, చిత్తూరు ఏఆర్ఓ డాక్టర్ జె.అరుణలతో కలసి 2024 ఎలక్షన్స్ కు సంబంధించి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 13 పోలింగ్ రోజు న ఓటర్లు దైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.ఎన్నికల విధులకు డ్యూటీ వేసిన 12 వేల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలిగించడం జరిగిందని తెలిపారు. పిఓ, ఏపిఓ,ఓపిఓ లకు ర్యాండమైజేషన్ అయ్యిన తర్వాత వారికి ఏ నియోజకవర్గం కేటాయించడం జరుగుతుందని, వీరికి మే 03 వ తేది నుండి రెండో విడత పిఓలు, ఏపిఓలు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు సంబంధించిన నియోజకవర్గాలలో సంబంధించిన ఆర్ఓల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే సమయం లో పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుటకు 7 నియోజకవర్గాల తో పాటుగా చిత్తూరు పార్లమెంట్ కు సంబంధించి నియోజకవర్గాల వారికి బాక్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అక్కడే పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు డ్యూటీలు వేసిన సిబ్బంది గైడ్ హాజరు అయితే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు, 85 సంవత్సరాల పైబడ్డ వారు ఇంటి వద్ద నుండి ఓటు హక్కను వినియోగించు కొనడానికి ఈ నెల 21 నుండి 23 వరకు బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి ఇష్టా ఇష్టాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత వరకు పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకొనెల చర్యలు తీసుకుంటామని, పూర్తిగా బెడ్‌పై ఉన్న వారు,నడవలేని వారికి ఇంటి నుండి ఓటు వేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకొనుటకు ఎలాంటి పర్మిషన్ లేదని, కానీ ముందస్తుగా సంబంధిత ఎస్‌హెచ్‌ఓకు సమాచారం తెలియజేయాలన్నారు. ఎందుకంటే పలు రాజకీయ పార్టీలు ఒకేసారి ఇంటింటికి వెళ్లడం, ఒకే వీధిలో ప్రచారం నిర్వహించుకునే సమయంలో ఇబ్బందులు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, పోలీసు బందోబస్తుని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రచారాలకు సమావేశాలకు అనుమతులు తీసుకోవడం జరుగుతుందని, కానీ మైక్ సిస్టంకు, కరపత్రాల పంపిణీకి, పార్టీలు పంపిణీ చేసే ఫుడ్ ప్యాకెట్లు, త్రాగునీటి బాటిల్ పై సంబంధిత పార్టీల గుర్తులు ఉండకూడదని తెలిపారు. ఏ కార్యక్రమం అయిన నిర్వహించుటకు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. మే డే రోజున నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి తప్పనిసరిగా వారు ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు వాటికి సంబంధించి ముందుగానే పర్మిషన్ తీసుకోవాలన్నారు. ప్రవేటు గృహాలకు పార్టీలకు సంబంధించి గుర్తులు స్టిక్కర్స్, గోడలకు ఉన్న రంగులకు పర్మిషన్ అవసరం లేదని, కానీ పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పార్టీలు గుర్తులు ఉంటే వాటికి సంబంధించిన ఆర్ఓ నుండి తప్పని సరిగా పర్మిషన్ తీసు కోవాలన్నారు. ఈ నెల 18 న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, 18 నుండి 25 వరకు నామినేషన్లు ప్రక్రియ ఉంటుందని,నామినేషన్లు వేసే అభ్యర్థి ఇంటి నుండి బయలు దేరి నపటి నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు. సి విజిల్ యాప్ ద్వారా 368 ఫిర్యాదులు రావడం జరిగిందని, 5650 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.



అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

# తిరుపతి రూరల్‌లో వైసీపీకి షాక్

## - టీడీపీలో కొనసాగుతున్న వలసలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు.. ఆ పార్టీ విధివిధానాలు నచ్చక చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై నమ్మకంతో టీడీపీలోకి క్యూ కడుతున్నారు. శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ వైస్ సర్పంచ్ జె బి సునీల్ చౌదరి, వార్డ్ మెంబర్ మురళి, ఓటేరు పంచాయతీ వార్డ్ మెంబర్ మధు, రవి, పవన్, లోకేష్, దినేష్, చంద్ర తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మిమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# ఇంటర్ ఫలితాల్లో శ్రీ వివేకానంద విద్యార్థుల విజయకేతనం : కళాశాల కరస్పాండెంట్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ బోర్డ్ శుక్రవారం విడుదల చేసిన ఫలితాలలో నగరం లోని స్థానిక కొంగారెడ్డి పల్లి నందు గల వివేకానంద జూనియర్ కళాశాల కోడ్ నెంబర్ 09202 విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని వివేకానంద జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ నందు 1000 మార్కులకు గాను ఏ సీ పవన్ 987, ఎన్ చాందిని 985, సి కీర్తి రెడ్డి 985, పి చరిత్ చౌదరి 984, మహమ్మద్ షఫీ వన్ 984, వి మోహిత్ 983, ఏ. ఆదర్శ కుమార్ 983, పి.సాయి జాహ్నవి 982, ఎస్. అర్చన 982, కే.పీ. మోహిత్ 982, కె. తారాచంద్ చౌదరి 982, ఎల్. తేజా సాయి 981, సి ఎస్ సీమ 980, వి. ప్రీతి 980, వి హిమజా శ్రీ 980 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ నందు 1000 మార్కులకు గాను ఎస్. మౌనిక శ్రీ 974, ఎం. బి.వైష్ణవి 943, సి సుప్రియ 937 మార్కులు సాధించగా, సీఈసీ నందు 1000 మార్కులకు గాను సయ్యద్ మున్నా 923, ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగం నందు 470 మార్కులకు గాను దిలీప్ కుమార్ 465, ఎస్.కె ఐశ్వర్య 465, సాహితి 465, డి స్నేహ 464, టీ.వీ. హాసిని 463, ఎన్ లాస్య 463, కె లిఖిత 463, ఎస్ మౌనిక 463,, ఏ. పల్లవి 463, పల్లవి శ్రీరామ్ 463, ఎం వాసవి 463, కె ఉషశ్రీ 463, సి లికిత 463, ఎం గణేష్ 462, ఎన్ రణదీప్ రెడ్డి 462, ఐ వినీత్ 462, కె. రిషిమా రెడ్డి 462, కె రితిక 462, కె మహిత కీర్తి 462, ఎం దేవిక 462, ఏ అశ్రిత 461, ఆర్ మాన్యతా రెడ్డి 461, ఎం రోషితా రెడ్డి 461, ఎం పద్మశ్రీ 461, కె పవన్ కళ్యాణ్ 460, పి యోహిత్ సాయి 460, ఎం భావన 460, మార్కులు సాధించగా, బైపీసీ నందు 440 మార్కులకు గాను టీ రక్షమ 403, ఎస్ జ్యోతిక 401 సాధించగా సిఇసి విభాగం నందు 500 మార్కులకు గాను జీ పూర్ణిమ 480, ఎం చైతన్య శ్రీ 478, బి వనుష్క 467, వి జాహ్ణవి శ్రీ 453, పి నందకిషోర్ 451 మార్కులు సాధించారన్నారు. అధ్యాపక బృందం విద్యార్థులకు ఉత్తమ బోధన చేయడం ద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమైందని కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ అధ్యాపక బృందం

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలో కొనసాగుతున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ కోరారు. శుక్రవారం కన్నవరం గ్రామంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ లీలా మాధవ్ పర్యవేక్షణలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా దాసుకుప్పం పిహెచ్సి వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జబ్బు పడ్డ రోగులు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవడంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలోనే వైద్యం అందించడానికి ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు, రోగులకు అవసరమైన 11 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగానే బిపి, షుగర్, హెచ్బి, వంటి పరీక్షలను చేస్తున్నట్టు ఆయన వివరించారు. వైద్య పరీక్షలు ద్వారా వ్యాధి నిర్ధారణ తర్వాత అవసరమైన మందులను కూడా ఉచితంగానే పంపిణీ చేస్తున్నామన్నారు. దీంతోపాటు ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకంలో రోగులను పెద్ద ఆసుపత్రికి పంపుతున్నట్టు ఆయన తెలియజేశారు. అయితే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత రోగులపై ఉందన్నారు. కాగా కన్నవరంలో జరిగిన ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. దాసుకుప్పం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చంద్రన్న ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేకంగా వైద్య పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆరోగ్య సురక్ష శిబిరానికి 312 మంది రోగులు హాజరన్నారు. ఈ కార్యక్రమంలో దాసుకుపం పిహెచ్సి ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ఫార్మసిస్ట్ భార్గవి, ఏఎన్ఎం ఇంద్రాణి, ఎంఎల్ హెచ్పి లైతీస్, పలువురు ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆడబిడ్డగా నన్ను దీవించండి : లక్ష్మీ సాయి ప్రియ



**డక్కిలి మేజర్ న్యూస్ :** వెంకటగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ శుక్రవారం సంగంపల్లి గ్రామ పంచాయతీలో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని, రాష్ట్రంలో ప్రజలు పేదరికం నుంచి బయటపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. వాలంటీర్లను కొనసాగిస్తామని వారికి నెలకు పదివేలు వేతనం ఇస్తామన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లను తిరిగి కొనసాగిస్తామన్నారు. స్థానిక ప్రజలతో లక్ష్మీ సాయి ప్రియ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా మీ ఆడపడుచు గా నన్ను ఆదరించి నన్ను శాసనసభకు పంపాలని ఈ ప్రాంత అభివృద్ధి సమస్యలన్నీ నాకు తెలుసని అన్నిటిని పరిష్కరించి మీ బిడ్డగా మీ మనసులో ఉంటాను అన్నారు. ప్రజల నుండి వినతలు, సమస్యలను తెలుసుకొని వాటిని డైరీలో రాసుకున్నారు. ఈ కార్యక్రమంలో డక్కిలి టిడిపి పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, పెంచలకోన దేవస్థానం మాజీ సభ్యులు చెలికం భాస్కర్ రెడ్డి, పాయసం గోపాల్, గెరిటీ చెంచయ్య, పోకూరు రమేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం, పి పి చౌదరి,చంద్రయ్య,చిరంజీవి,దాసరి హరి,సుభాష్ చంద్రబోస్,అంకయ్య, జనసేన సాయి, గురవారెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## పూజలు అందుకున్న విశాలాక్షి కాశీ విశ్వేశ్వర స్వామి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చిన్న కొండామర్రి సమీపంలో నూతనంగా నిర్మితమైన ఆలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట లో భాగంగా శుక్రవారం విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహాలను చిన్న కొండ మరి పెద్ద కొండా మరి చౌడేపల్లి గ్రామాలలో ఊరేగించారు ఆలయ నిర్మాణ కర్త మనోహర్ ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లు విశేష పూజలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణ కళాశాల ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నారాయణ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాటు ఉత్తీర్ణతా శాతాన్ని కూడా నమోదు చేశారని డి.జి.యం. కొండలరావు తెలిపారు. ప్రథమ సంవత్సర యం.పి.సి. విభాగంలో మొత్తం 7 (ఏడుగురు) విద్యార్థులు 470కి 466 మార్కులు, బై.పి.సి. విభాగంలో 2 (ఇద్దరు) విద్యార్థులు 440కి 435 మార్కులు సాధించారని తెలిపారు. మొత్తంగా యం.పి.సి. విభాగంలో 460 మార్కులకు పైగా 281 మంది, బై.పి.సి. విభాగంలో 430కి పైగా 9 మంది సాధించారని, తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను డీన్లు, ప్రిన్సిపాల్స్, కళాశాల సిబ్బంది అభినందించారు.

## అభివృద్ధి, సంక్షేమంతో పాలన సాగిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** ఎన్నికలలో ప్రచారంలో భాగంగా గూడూరు మున్సిపాలిటీలోని శుక్రవారం సాయంత్రం 12 వార్డులలో ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరి పాలన సాగిస్తున్నారని,మహిళా సంక్షేమానికి పెద్దపీర వేసేలాఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి వైయస్ఆర్ చేయూ త,వైయస్ఆర్,ఆసరా,కాపు నేస్తం,అమ్మబడి,జగనన్న తోడు, వైయస్సార్ సున్నావడ్డీ,డ్వాక్రా రుణాలు తదితర పథకాల ద్వారా మహిళల ఆర్థిక సాధికా రతగా పెద్దపేర వేస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మెరుగ మురళీధర్ ను ఆదరించాలని అత్యధిక మెజార్టీతో తన తండ్రి విజయానికి దోహదపడాలన్నారు. ప్రజల ముంగిట పాలనకే సచివా లయం, వలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని కొన్నియాడారు. జగనన్న విద్యా దీవెన పథకంద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందించారని తెలిపారు. విదేశీ పెట్టుబడులతో ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యో గ యువతకు ఉపాధి కల్పించాల ని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీవైద్యం అందించడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందిం చారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్పటికే వైద్యా న్ని ప్రజలవద్దకు చేర్చిన ముఖ్య మంత్రి, ఆరోగ్యసురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామా ల్లోకి తెచ్చారన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ, 108 ద్వారా వైద్యాన్ని పేదప్రజలకు అందిస్తే, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దానిని మరింత చేరువ చేర్చారని కొనియాడారు. ప్రజల సుఖ సంతోషాలే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని,అవ్వ తాతలు,వితం తువులు, వికలాంగులకు దేశంలోనే రూ”3 వేలు పెన్షన్ అందిస్తు న్న ఏకైకరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ ఘనత ఒక సీఎం జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కు తుందన్నారు. జగన్మోహన్ మోహన్ రెడ్డి,పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకున్నార న్నారు. జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడిశ్రీనివాసులు తిరుపతి జిల్లా, బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. 12 వార్డ్ కన్వినర్ జమళ్ళ వాసు,,మాజీ కౌన్సిలర్ జమళ్ళ సుకన్య, మోదీబోయిన సురేష్, విజయ, మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ, అల్తాఫ్ షబ్బీర్ బాషా ఒకటో వార్డు కన్వీనర్ బొడ్డు జయరామయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గన వినోద్ కుమార్, కొట్టు అశోక, బట్టా శివ, చింతల శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, గురవయ్య, సతీష్‌రెడ్డి, గోవర్ధన్, సునీల్‌రెడ్డి, యస్వంత్, మురళి, షాబీర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై ప్రజలకు అవగాహన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని బోయ వీధి నందు వడదెబ్బ నివారణ చర్యలు ఫ్రైడే పై అవగాహన ఇంటింటికి కల్పించడం జరిగినది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ వడదెబ్బ పైన అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వారు గుండె జబ్బులు చక్కెర వ్యాధి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు. తప్పక నివారణ చర్యలు తీసుకోవాలని అలాగే 11 గంటల పైన మధ్యాహ్నం నాలుగు గంటల లోపు ఎండలు తిరగకూడదని ఇంటిపట్టున ఉండి ప్రతి రెండు గంటలకు ఒకసారి మంచినీరును తీసుకోవాలని అలాగే తప్పనిసరి పరిస్థితులలో బయటకు వెళ్లాలంటే తప్పక నల్లని గొడుగు గాని టోపీ గాని పెట్టుకొని బయటికి వెళ్లాలని అలాగే బయట నుండి ఇంటికి వచ్చిన తర్వాత వచ్చిన వెంటనే చల్లని నీరు తీసుకోకూడదని కొద్దిసేపు అయిన తర్వాత కూర్చుని నెమ్మదిగా తాగాలని శరీరంలో చెమట పట్టకపోవడం శరీర ఉష్ణోగ్రత పెరగడం అలసటగా ఉండును. ఇటువంటి లక్షణాలు కనపడిన వెంటనే దగ్గరలోని ఆసుపత్రిని సందర్శించాలని ఆరోగ్య కార్యకర్తకు కానీ ఆశాను గాని సమాచారం అందించాలని సూచించడం జరిగినది. శరీరంలో ఉష్ణోగ్రత తగ్గి వేడి పెరగడం వలన మెదడులో ఉష్ణోగ్రతను నియంత్రించే హైపో తలామస్ దెబ్బ తినడం వలన వడదెబ్బ వచ్చే అవకాశం ఉన్నది. శరీరంలో సోడియం క్లోరైడ్ శాతం నీటి నిష్పత్తి వడదెబ్బ వచ్చే అవకాశం ఉన్నది. కావున అందరూ రెండు మూడు గంటల ఒకసారి తప్పక రెండు గ్లాసుల నీటిని తీసుకోవాలని అలాగే ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఇంటిలోనే తయారు చేసుకుని వాడాలని చెప్పడం జరిగినది. ఇందులో భాగంగా వైద్యాధికారి నిరంజన్ కుమార్, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది హారతి, రాజేశ్వరి, మంజుల, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ ఆదరణ..

**- మోహిత్ రెడ్డిని గెలిపించండి - అభివృద్ధి అజెండాగా పనిచేస్తారు**
**- ‘మీతోనే.. మీ మోహిత్’ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రతి గడపలో అపూర్వ ఆదరణ.. మంగళ హారతులు సన్మానాలు.... సత్కారాలు.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డ బిడ్డలా ఆదరించండి.. అంటూ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చంద్రగిరి పట్టణ వాసులకు విజ్ఞప్తి ఇచ్చారు. చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణంలోని దాసరి వీధి, బజారు వీధి, శ్రీనివాస శెట్టి వీధి, భవానినగర్ లో “మీతోనే మీ మోహిత్ “ కార్యక్రమాన్ని చెవిరెడ్డి లక్ష్మీ శుక్రవారం నిర్వహించారు. ఆమెకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికి ప్రతి ఇంటా హారతి పట్టి ఆత్మీయతను పంచారు. గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మే 13న జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కృతజ్ఞత చూపించాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యదా విధిగా కొనసాగాలంటే మోహిత్ కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ద్రౌపది అమ్మ వారికి ప్రత్యేక పూజలు



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని సంక్రాంతిపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల దేవాలయంలో జరుగుతున్న మహాభారతం యజ్ఞంలో భాగంగా శుక్రవారం బలి రామునికి ప్రత్యేక పూజలు సంక్రాంతిపల్లి గ్రామానికి చెందిన కోడి. రూప కుమార్ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ధౌపధమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బలి రామునికి మేక పోతులను బలి ఇచ్చి అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామానికి చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్‌లో బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఇంటర్ ఫలితాలలో చౌడేపల్లి గర్ల్స్ జూనియర్ కళాశాల బాలికలు ఉత్తమ ఫలితాలను సాధించారు తెలుగు మీడియం నుంచి వచ్చిన విద్యార్థినిలు ఆంగ్లంలో అత్యున్నత ఫలితాలను సాధించారు జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 12 మందికి 9 మంది ఉత్తీర్ణులై 75% సాధించగా జూనియర్ సీఈసీ లో పదిమందికి గాను ఆరుగురు ఉత్తీర్ణులై 60 శాతం ఉత్తీర్ణత సాధించారు మొత్తం మీద 22 మంది పరీక్షలకు హాజరుకాగా 15 మంది ఉత్తీర్ణులై 64 శాతం ఫలితాలను సాధించారు. తెలుగు మీడియం నుంచి ఆంగ్ల మాధ్యమంలోకి వచ్చి ఇంతటి విజయాన్ని సాధించిన బాలికలను తల్లిదండ్రులతోపాటు ప్రిన్సిపాల్ లెక్చరర్లు అభినందించారు.

**ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను కనబరిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు :** ఇంటర్ ఫలితాలలో ప్రతిభను కనబరిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ లెక్చరర్స్ మరియు తల్లిదండ్రులు అభినందించడం జరిగింది. ఫస్ట్ ఇయర్ బైపిసి విభాగంలో నందిని 390 మార్కులు ఎంపీసీ విభాగంలో సుప్రియ 345 మార్కులు అదేవిధంగా సెకండ్ ఇయర్ ఎంపీసీలో యశ్వంత్ 700 మార్కులు ఫస్ట్ ఇయర్ సిఇసి విభాగంలో జస్వంత్ 388 మార్కులు సాధించారు ప్రభుత్వ కళాశాలలో ఫస్ట్ ఇయర్ 81 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 40 మంది ఉత్తీర్ణులై 49 శాతం సెకండ్ ఇయర్ లో 68 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా వారిలో 48 మంది ఉత్తీర్ణులై 70 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## పేపర్ నీది, పెన్ను నీది.. ఏమిరాస్తావో రాసుకో!

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని దేవాదాయ భూములు కాశీవిశ్వేశ్వర స్వామి మాన్యం, వేణుగోపాల స్వామి మాన్యం ఆక్రమణకు గురౌతున్నాయని వార్తలు రాయడం నేరమా? పొజిషన్ సర్టిఫికెట్ ఉందని ఎవరో పునాదులు త్రవ్వుతుంటే ఫోటో కోసం వెళ్ళిన జర్నలిస్ట్‌పైకి దేవాదాయ భూములు ఆక్రమణ దారులు, అతని తల్లి, అతని తండ్రి, మరి కొందరు గొడవకు వచ్చారు. ఈ భూమి మాతాత ముత్తాత ల కాలం నుండి మా అనుభవం లో ఉందని, ఎక్కడ పుట్టిన నా కొడుకులు ఇక్కడకు వస్తున్నారని, మా పైన ఫేక్ న్యూస్ లు రాస్తున్నారని, మేము ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులకు దిగారు. అంతే కాకుండా అతను యస్సి అని తెలిసి కూడా మాలనా కొడుకులను ఇక్కడికి రానీయకండి అంటూ రామాంజిలు మాట్లాడినాడు. ఇంతలో అక్కడికి వచ్చిన మాజీ ఎంపీపీ రెడ్డిప్రకాష్ వచ్చి నీకేమైనా అనుభవం ఉందా? మేము చౌడేపల్లి సర్పంచులం, ఇక్కడ ఒక ఇటుకరాయి పెట్టాలంటే మా అనుమతులు ఉండాలి. అని అన్నాడని, సరే దేవాదాయ భూములు ఆక్రమించుకోవడం తప్పుకాదా అని అడిగితే పేపర్ నీది, పెన్ను నీది, ఏం రాస్తావో రాసుకో నా పంచె చొక్కా కూడా విప్పలేవు అంటూ మాట్లాడారు. సరే నేను రాసేది నేను రాసుకుంటా మీరు చేసేది మీరు చేయండి అంటూ జర్నలిస్ట్ ఉత్తరాది హరి ప్రసాద్ సమాధానం ఇచ్చారు. ఈ విషయం పైన జంర్నలిస్ట్ ఉత్తరాది హరిప్రసాద్ స్థానిక పోలీసులకు శుక్రవారం సాయంత్రం పిర్యాదు చేయడం జరిగినది.అంతే కాకుండా ఆక్రమణదారుల నుండి జర్నలిస్ట్ ఉత్తరాది హరిప్రసాద్ కు,అతని కుటుంబ సభ్యులకు ప్రాణహాణి ఉంది. ఏపీ జర్నలిస్ట్ మిత్రులు, యస్సి,యస్టి సంఘ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంఘనాయకులు ఈ సమస్య పై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జర్నలిస్ట్ పిలుపు నిచ్చారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి కో ఆప్షన్ నెంబర్ నళిని తిరుకుమరన్



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నగరం లోని స్థానిక దొడ్డిపల్లి మూడవ డివిజన్ కు చెందిన వైసిపి కో ఆప్షన్ నెంబర్ నళిని తిరుకుమరన్ తో సహా 50 కుటుంబాలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లో వైకాపా ప్రభుత్వం పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి శూన్యం కావడం, రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా శ్రేణులు చేస్తున్న దౌర్జన్య కాండలను చూస్తూ పార్టీలో కొనసాగలేక, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం ముందుకు వెళుతుందని, సంక్షేమం తో పాటు అభివృద్ధి చేయగల పార్టీలో కొనసాగాలని ఉద్దేశంతో టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా టిడిపి పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఉమ్మడి చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మొదలియార్ సంఘం సీనియర్ నేత సీఎంటి త్యాగరాజన్, సీనియర్ నేతలు చంద్రప్రకాశ్, బాలాజీ నాయుడులు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన నాయకులు రమేష్, హర్షద్, రాహుల్, సంతోష్, కుషాల్, విష్ణు, శ్యామ్, కృష్ణ మూర్తి, నటరాజన్, ఎన్ శివరామన్, వినయ్, వినోద్, తిలక్, కుప్పస్వామి, లవన్ కుమార్, పుష్ప, సుమంత్, జోసంత్, పవన్, శరవణ, జయంత్, రవి, ఈశ్వర్, యోగనాథ్, విఘ్నేష్, అన్బు, చిట్టిబాబు నాయుడు, బాల మురుగన్, హరిబాబు, నంద కుమార్, గిరిబాబు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూముల అక్రమార్కులపై రెవెన్యూ అధికారుల కొరడా



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాల్వాయిపాడు గ్రామం నందు టాపే షోరూం వెనుక భాగంలో ఉన్న స్వర్ణముఖి నది తీరాన సర్వేనెంబర్ 74 లోని 19 సెంట్లు ప్రభుత్వ భూమిలో నాయుడుపేట పట్టణం తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ రియాల్టర్ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు కట్టి తన వెంచర్‌కి రోడ్డును ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఫిర్యాదుల మేరకు గత నాలుగు రోజుల నుంచి అనేక పత్రికల్లో వార్తల ప్రచురణ కావడంతో రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకొని ప్రభుత్వ భూముల అక్రమార్కులపై కొరడా విసిరారు. శుక్రవారం నాడు మండలంలోని రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వ భూమి వద్దకు చేరుకొని సర్వే చేసి 19 సెంట్లు ప్రభుత్వ భూమిని పక్కనే ఉన్న పట్టా భూమిని జెసిబి ద్వారా గాడి కొట్టించి వేరు చేశారు. 19 సెంట్లు ప్రభుత్వ భూమిలో అక్రమంగా గోడ నిర్మించడంతో రెవిన్యూ అధికారులు త్వరగతిన మరో రెండు రోజుల్లో ఆ రియాల్టర్ కి నోటీసులు జారీ చేస్తామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారుల చర్యలతో గ్రామస్తులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలో గ్రామ రెవెన్యూ అధికారి కళ్యాణి, మండల సర్వేయర్ పూజిత, గ్రామ సర్వేయర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కృష్ణారెడ్డి బివికె గ్రూప్ ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇంటర్ ఫలితాలలో కృష్ణారెడ్డి బివికె. జూనియర్ కళాశాలా గ్రూప్స్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటి అకాడమి) ప్రభంజనం సృష్టించిందని ఆ విద్యా సంస్థల చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఆ విద్యా సంస్థల ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తిరుపతిలోని కృష్ణారెడ్డి బి వి కె గ్రూప్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటీ అకాడమీ) విజయదుందుభి మోగించినది. ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకు లకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మెన్ బి.వి.కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ బైపీసీలో పి. శ్రీలక్ష్మి 434/440, ఎన్.కిరణ్మయి 432,టి. హేమంతి 432, ఎస్.మహమ్మద్ సాదిక్ 431, కె.కావ్య 430, జూనియర్ ఎంపీసీలో ఎం. సాయి నికిత 464, సిద్దవటం నందిని 464, బి.భువనేశ్వరి 464, కె జాహ్నవి 464,గూడ లాస్య 464,సీనియర్ ఇంటర్మీడియట్‌లో ఎం. జయని (ఎంపీసీ ) 988/1000, బి. రోషిత (బైపీసీ) 986 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆ సంస్థ డైరెక్టర్ పార్థివ్, అధ్యాపకులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో "శశి" కాలేజీ విద్యార్థుల ప్రభంజనం



**తిరుపతి, ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తనపల్లిలోని "శశి" జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అత్యధిక మార్కులతో పాటు ఉత్తమ ఫలితాలను సాధించి అగ్రస్థానంలో నిలిచారు.ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో 1000 మార్కులకు గాను టి.ఎస్. ఎన్. వి.రవితేజ 985 ,జీ.కేశవ చౌదరి 985, యన్.లక్ష్మీప్రసాద్ 983, ఐ.యశ్వంత్ కుమార్ 982, యస్.అభిషేక్ 978 మార్కులు సాధించడమే కాకుండా 900 మార్కులకు పైగా 44.3 శాతం, ప్రథమ సంవత్సరం ఎం.పీ.సి విభాగంలో 470 మార్కులకుగాను. కే.కోమల్ 463, యమ్.మిథున్ 462, యన్.ఆర్.జితేంద్ర రెడ్డి 460 బి.పి.సి విభాగంలో 440 మార్కులకు గాను బి.ఆయేషా 432, డి.అబ్దుల్ వాజిద్ 429 మార్కులు,400 మార్కులకు పైగా 48.3 శాతం సాధిం చారు. ప్రథమ సంవత్సరంలో 98.9 శాతం,ద్వితీయ సంవత్సరంలో 97.5 శాతం ఉత్తీర్ణత సాధించి తిరుపతి జిల్లాలోని ప్రవేట్ జూనియర్ కాలేజీలలో ప్రథమ స్థానాన్ని సాధించడం గర్వకారణమని కళాశాల సి.ఈ.ఓ. ఎన్.వి.జి ప్రసాద్,డీన్ డాక్టర్.ఎన్. హరినాథ్ రెడ్డి,ఇన్చార్జ్ కె.రామారావు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపక బృందాన్ని చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ లక్ష్మీ సుప్రియ, డైరెక్టర్స్ బూరుగుపల్లి కిరణ్ కుమార్, స్వాతి అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత




**సత్యవేడు, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తిరుపతి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల,అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు శుక్రవారం విడుదల చేశారు.ఈ నేపథ్యంలో సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులు 88 మంది పరీక్షలకు హాజరు కాగా 88 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 73 మంది పరీక్షలు రాయగా 73 మంది ఉత్తీర్ణులైనట్టు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచార్యులు పేర్కొన్నారు. ఇందులో ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపు సంబంధించి 1000 మార్కులు గాను 939 మార్కులు సాధించి విద్యార్థి మునిశ్రీ మొదటి స్థానంలో నిలవగా,920 మార్కులతో దిలీప్ కుమార్ రెండవ స్థానంలో నిలిచారు.బైపిసి గ్రూపులో 949 మార్కులు సాధించి విద్యార్థి వినోలియా మొదటి స్థానంలో నిలవగా, పురుషోత్తం 900 మార్పులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. సిఈసి గ్రూపులో 772 మార్కులు సాధించి బాలసుబ్రమణ్యం మొదటి స్థానంలో నిలవగా,769 మార్కులతో గోపిక రెండవ స్థానంలో నిలిచారు.హెచ్ఈసి గ్రూపులో 665 మార్కులు సాధించి విద్యార్థి గిరి మొదటి స్థానంలో నిలవగా,648 మార్కులతో విద్యార్థి ప్రీతీమ రెండవ స్థానంలో నిలిచారు.అలాగే డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఇందులో ఇంటర్ రెండవ సంవత్సర సంబంధించి 75 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాక 75 మంది ఉత్తీర్ణులు కాగా మొదటి సంవత్సరంలో 72 మంది విద్యార్థినులకు 72 మంది ఉత్తీర్ణులైనట్టు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన పేర్కొన్నారు.రెండవ సంవత్సరం బైపిసి గ్రూపులో డి లావణ్య 986 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, 928 మార్కులతో మమత రెండవ స్థానంలో, 915 మార్కులతో జోష్ణ మూడో స్థానంలో నిలిచారు.ఎంపీసీ గ్రూపులో 948 మార్కులతో రేష్మ మొదటి స్థానంలో నిలవగా,917 మార్కులతో వైష్ణవి రెండో స్థానంలో,897 మార్కులతో హేమలత మూడవ స్థానంలో నిలిచారు.అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 463 మార్కులతో రోజ మొదటి స్థానంలో, 461 మార్కులతో త్రిష రెండవ స్థానంలో,459 మార్కులతో మానస మూడో స్థానంలో నిలవగా బైపీసీ గ్రూపులో 427 మార్కులతో గీతిక మొదటి స్థానంలో,426 మార్కులతో హర్షిత రెండవ స్థానంలో,421 మార్కులతో భువన భాషిత మూడో స్థానంలో నిలిచారు.కాగా ఈసారి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణులు కావడం జరిగింది.

## కూటమి జట్టు.. సూపర్ హిట్టు

### థామస్‌కు లక్ష ఓట్ల మెజారిటీ తథ్యం
### జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం, కొట్టార్వేడు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో సప్లై ఛానల్ పనిని జనసేన నియోజకవర్గం ఇంచార్జి యుగంధర్ పొన్న పరిశీలించారు. పనిచేస్తున్న కూలీలందరికీ ఉదయం అల్పాహారం అందించి, అందరితో మాట్లాడారు. ఈ సందర్భంగా యుగంధర్ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం రావాలని, ప్రజాగ్రహ పెను తుఫానులో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని, గతంలో ఏ ప్రభుత్వానికీ లేనంత ప్రజా వ్యతిరేకత వైసీపీకి కనిపిస్తోందని, పవన్ కళ్యాణ్ వచ్చే హెలికాప్టర్ ఎగరకుండా ఆటంకాలు కల్పిస్తున్నారని, ప్రజల మెడ మీద కత్తులు పెట్టి ఆస్తులు రాయించుకునే దౌర్భాగ్య పరిస్థితి ఉందని, ప్రచార యావ తప్ప వైసీపీ ప్రభుత్వంలో పనుల్లేవని తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. రూపాయి ప్రజలకు ఇచ్చి వెయ్యి రూపాయలు ప్రచారం చేసుకునే జగన్ చేసింది గోరంత, ప్రచారం కొండంత అనే స్థాయిలో జగన్మోహన మాయ గత ఐదేళ్లుగా ప్రదర్శిస్తూనే ఉన్నాడని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజమండ్రి ఎయిర్ పోర్టుకు వెళ్ళాక ఆయన హెలికాప్టర్ ఎగరకుండా ఆటంకాలు కల్పించారు అని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం నడపమని అధికారం ఇస్తే జగన్ మాఫియా నడిపాడని . రాష్ట్రాన్ని దోపిడీకి అడ్డాగా మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ఇలా అన్ని రంగాలను పూర్తి స్థాయిలో నాశనం చేశారని తెలిపారు . ఆఖరికి ప్రజల మెడ మీద కత్తి పెట్టి ఆస్తులు రాయించుకునే స్థాయికి తీసుకువచ్చారని తెలియ జేసారు. సహజ వనరులను అడ్డంగా దోచేశారని వాలంటీర్లను బానిసలుగా జగన్ భావించారని, ఊడిగం చేయిస్తూ వారి నైపుణ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా రూ. 5 వేలతో చాకిరీ చేయించుకున్నారని తెలియజేసారు. వైసీపీ నాయకులు చెబుతున్నట్టు వాలంటీర్లు ఎవరూ రాజీనామాలు చేయకండని, మీ జీవన భృతిని పాడు చేసుకోకండని, వచ్చే ప్రభుత్వంలో మీకు రూ. 10 వేలు వేతనం అందించి లక్షలు సంపాదించుకునే నైపుణ్య మార్గాలు చూపిస్తామని తెలిపారు. వచ్చే కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు రూ. 6 వేలు పింఛన్ ఇస్తామని, ప్రజాగ్రహ పెను తుఫానులో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని తెలిపారు. జగన్ కు దింపుడు కల్లం ఆశ ఇంకా ఉందని, బీసీ కులగణనతో పాటు యువత స్కిల్ సర్వే కూడా చేసి వారి అభిరుచి మేరకు నైపుణ్య కేంద్రాలు పెడతామని, 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్ ఆలోచనలకు, పవన్ కళ్యాణ్ లాంటి క్రియేటివ్ ఆలోచనలు తోడైతే అద్భుతాలు సాధించగలమని ఉద్ఘాటించారు. మళ్లీ మంచి రోజులు రావాలని రాష్ట్ర ప్రజలంతా వెయ్యి కళ్లతో వేచి చూస్తున్నారని, మరీ ప్రత్యేకంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ వేయి కళ్ళతో వేచి చూస్తున్నారని తెలిపారు . కూటమిలోని మూడు పార్టీలు పోటీ చేసే చోట్ల మూడు పార్టీల కార్యకర్తలు, నాయకులు కలసి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామని, అలాగే పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావుకు లక్ష ఓట్ల మెజారిటీ చూపిస్తానని, ఓట్ల బదిలీ పక్కాగా జరిపిస్తామని ధీమా వ్యక్తం చేసారు. నియోజకవర్గ యువజన కార్యదర్శి లోకేష్, జనసేన స్థానిక నాయకులు లక్ష్మణ్, కుమారస్వామి నా యుడు, తెలుగుదేశం నాయకులు మొగిలి నాయుడు, కొట్టార్వేడు పంచాయతీ అధ్యక్షులు వినోద్, కార్వేటి నగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు విస్తృత ప్రచారం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**భారతదేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటేనే అన్ని రాష్ట్రాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చిత్తూరు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజ కవర్గం చంద్రగిరి పట్టణంలో శుక్రవారం బిజెపి, టిడిపి జనసేన, పార్టీల సంయుక్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో చిత్తూరు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, బిజెపి కేంద్ర కమిటీ సభ్యులు పురుషోత్తమ నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి కేంద్రంలో బిజెపి రాష్ట్రములో తెలుగుదేశం పార్టీ అధి. కారంలోకి వచ్చక చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు అందించనున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మాట్లాడుతూ అభివృద్ధిలో భారతదేశం ప్రపంచ దేశాలలో మొదటి స్థానంలో ఉండాలంటే రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని ప్రధానిగా నరేంద్ర మోడీ ఉంటేనే దేశం అన్ని విధాల అభి వృద్ధి చెందుతుందన్నారు ఎన్నికల ప్రచారంలో ప్రజల స్పందన బిజెపి టిడిపి జనసేనా కూట మికి అనుకూలంగా ఉందన్నారు సార్వత్రిక ఎన్నికలలో చిత్తూరు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తనను చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పులి వర్తి నాని ని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బోయకొండలో సాంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబోయ కొండ గంగమ్మ ఆలయంలో సాంప్రదా యబద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వి.నాగరాజ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజ రెడ్డి మాట్లాడుతూ రాహుకాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అదేవిధంగా బోయకొండ గంగమ్మ వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని, వారికి సులభంగా అమ్మవారి దర్శనం, మెరుగైనసదుపాయాలనుకల్పిస్తున్నా మన్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం 200 మంది భక్తులకు అన్నప్రసాదం చేసే కార్యక్రమానికి నాంది పలికామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోం దని ,భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది భక్తులకు అన్నదానం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. అన్నప్ర సాద వితరణ కార్యక్రమంలో దాతలు భాగస్వాములు అయ్యే అవకాశం కల్పించామని, ఇందుకు విరాళాలు అందజేయవచ్చునన్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి మరియు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి గూటికి చేరిన ఉపసర్పంచ్ సునీల్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురం పంచాయతీ ఉపసర్పంచ్ సునీల్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తెలుగు పుచ్చుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీనివాసపురం పంచాయతీ వార్డు మెంబర్లు, ఓటేరు పంచాయతీ వార్డు మెంబర్లు మధు తో కలిసి పార్టీలో చేరారు. వీరికి చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటాను భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చిత్తూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి దగుమల ప్రసాద్ రావు కి ఒట్టు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులిగోరు మురళి కృష్ణారెడ్డి, జేబీ రమణ, ఈశ్వర్ రెడ్డి, మధు, ఓటేరు మోహన్, నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మేము సిద్ధం జగనన్నను గెలిపించేందుకు మా ఊరు సిద్ధం

**పెనుమూరు, మేజర్ న్యూస్:**రాష్ట్రంలో జగనన్న సంక్షేమం అభివృద్ధి ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చారు మేము సిద్ధం మా జగనన్నను గెలిపించేందుకు మా ఊరి సిద్ధం అంటూ గ్రామస్తులు నినదించారు శుక్రవారం మండలంలోని రామ కృష్ణాపురం పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము సిద్ధం ఎన్నికలకు కార క్రమం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధిని ప్రతి గ్రామంలోనూ తీసుకొని రాబోయే ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికల వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, సర్పంచులు దూది వెంకటేష్, సింగల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, హరికృష్ణ ఎంపీటీసీ సభ్యులు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పలమనేరు అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తా

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వి.ఎం.శివశంకర్



**పలమనేరు,మేజర్ న్యూస్ ...** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలం పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీమేనిఫెస్టో లోని12 అంశాలనుప్రజలకు వివరించారు.ప్రతిగ్రామ మండలంలోఆరోగ్య ఆసుపత్రి నిర్మాణం,రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర,గ్రామ మండలాల్లో డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపడతాను, పశువులకు ఆరోగ్య సమస్యలువస్తే డాక్టర్లను ఏర్పాటు చేస్తానన్నారు. పెద్ద చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్నారు. చెరువు కట్ట చుట్టూ ఆహ్లాదకరంగా ఉద్యానవనమును ఏర్పాటు చేసి వృద్ధులు యువకులు ప్రజలు సేద తీర్చే విధంగా కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో మురుగుదొడ్లనుఏర్పాటు చేస్తానన్నారు .మండల ంలోనిత్రాగునీటి సమస్య రానివ్వకుండా చూస్తానన్నారు. ఇంటికొక కుళాయి అందిస్తాన న్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపడ తానన్నారు. టిడిపి వైసిపిఅభివృద్ధి గురించి ఏరోజైనా చర్చించారా అని తెలిపారు. తాను గెలిచిన వెంటనేప్రజల మధ్యనే ఉండి వారి బాగోగులు చూ సుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి వేణు గోపాల్, రవీంద్రారెడ్డి, దొర స్వామి, పై రోజ్, సు బ్రహ్మణ్యం, సుధాకర్, లతోపాటుకాంగ్రెస్ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం సిబ్బంది

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్... రైల్వే కోడూరు శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సుమారు 40 మంది అధ్యాపకులు బృందం, కరస్పాండెంట్ చెంగల్ రాజు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు, వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మ వాళ్ళ ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధ్యాపకులు బృందం మరియు కరస్పాండెంట్ చెంగల్ రాజు ఆధ్వర్యంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధ్యాపకులు బృందం మరియు కరస్పాండెంట్ పాల్గొన్నారు,

## ఉత్సవాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఆమలలో ఉన్నందున పట్టణాల్లో, గ్రామాల్లో జరిగే ఉత్సవాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని గంగాధర నెల్లూరు రిటర్నింగ్ అధికారి వెంకట శివ శుక్రవారం తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున గంగా జాతర, ఊరేగింపులు, ఇతర ఇతర ఉత్సవాలకు ముందస్తు అనుమతిని తీసుకోవాలని ఆయన కోరారు. అనుమతి లేకుండా నిర్వాహక కమిటీలు ఎటువంటి చాటింపులు, ప్రచారాలు చేయరాదని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినచో ఎన్నికల నియమాలు ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి గురువారం పేర్కొన్నట్లు ఆయన తెలిపారు

## సుందరయ్య నగర్‌లో ఆరని శ్రీనివాసులు ప్రచారం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:**కూటమి జనసేన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా శుక్రవారం ఆయన సుందరయ్య నగర్ రైల్వే కాలనీ టిడిపి నాయకులు నరసిం హయాదవ్ ఆర్ సి మునికృష్ణ సురేంద్ర నాయుడు సత్తు మధుసూదన్ యాదవ్ రావెళ్ళ సుబ్బరాయుల నాయుడు నేతలు కార్యకర్తలు తో కలిసి ఇంటింటికీ వెళ్లి తిరుపతిలో కూటమి అభ్యర్థి గెలిస్తే తిరుపతి ని మహానగరంగా తీర్చిది ద్దుతామని స్పష్టం చేశారు.

# మొదటి విడత ఈవిఎం, వివిప్యాట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తిరుపతి మేజర్ న్యూస్:** మొదటి విడత ఈవిఎం, వివిప్యాట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్సైట్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా పూర్తి అయిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈ.యమ్.ఎస్ 2.ఓ నిర్దేశిత వెబ్సైట్లో మొదటి విడత ఈవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టి పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ వారు ఏప్రిల్ 12వ తేదీన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను చేపట్టామన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ అసెంబ్లీ కి సంబంధించిన ఏడు నియోజకవర్గాలకు, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించిన కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్, వివి పాట్ లు యెన్ ఐ సి సాఫ్ట్ వేర్ నందు ఆన్లైన్ ద్వారా చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను పంపిస్తామన్నారు. ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓలు అదితి సింగ్, నిషాంత్ రెడ్డి, చంద్రముని, కిరణ్ కుమార్, రామ్మోహన్, నరసింహులు తదితర అధికారులు, టిడిపి నుండి మనోహరాచారి, వైఎస్ఆర్సిపి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిపీజీఈసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఏపిపీజీఈసెట్-2024 ద్వారా ఎం టెక్, ఎం ఫార్మసీ, ఫార్మా డీ కోర్సులకు మే 29, 30, 31న ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ప్రొఫెసర్ టి. రమ్య తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్ష 13 సబ్జెక్టులకు సంబంధించి నిర్వహిస్తున్నామన్నారు. బయోటెక్నాలజీ, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, మెకానికల్, జియో ఇంజనీరింగ్, జియో ఇన్ఫ్రామాటిక్స్, ఫుడ్ టెక్నాలజీ, నానో టెక్నాలజీ, ఫార్మసీ, ఇన్స్ ట్రుమెంటేషన్ వంటి ఇంజనీరింగ్ సబ్జెక్టులలో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి నాలుగున్నర గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. గత నెల 17న ఆన్లైన్ అప్లికేషన్ ప్రక్రియ మొదలైందన్నారు. దరఖాస్తు రుసుము ఓసీలకు రూ.1200, బీసీలకు రూ.900, ఎస్సీ ఎస్టీలకు రూ. 700 రూపాయలుగా నిర్ణయించామన్నారు. ఇటువంటి అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, తర్వాత ఏప్రిల్ 21 నుండి అపరాధ రుసుము రూ.1500 రూపాయలతో 28వ తేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 29 నుండి మే 5వ తేదీ వరకు, ఐదువేల రూపాయల అపరాధ రుసుముతో మే 6 నుండి 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఔత్సాహిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు ఎస్వీయూ వెబ్సైట్ ను పరిశీలించుకోవాలని కోరారు.

# వాల్టా ఆక్ట్ ఉల్లంగణ
# పన్నెండు మీటర్లు వ్యత్యాసంలో వ్యవసాయ బోరు



**చౌడేపల్లి, మేజర్న్యూస్:** మండలం లోని 29 ఏ.చింతమాకుల పల్లి గ్రామపంచాయతీ పంచలింగాల కొత్తూరుకి చెందిన సి.ఈశ్వరమ్మకి గుండాల చెరువు ఆయకట్టులో సర్వే నెంబర్ 89/2 లో 0.05 సెంట్లు భూమి కలదు. అందులో దాదాపుగా మూడు సంవత్సరాల క్రితం బోరు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఐతే ప్రక్కనే గల బి.యర్రంరెడ్డి అనువారు ప్రక్కభూమిలో అనగా మా వ్యవసాయ బోరుకు సుమారు 12 మీటర్లు దూరంలో బోరువేయడానికి సంసిద్ధమయ్యారు. మేము వెంటనే అనగా 08-04-2024 సోమవారం చౌడేపల్లి తాహాశిల్దార్కి వాల్టా ఆక్ట్ ప్రకారం బోరుకు-బోరుకు 250 మీటర్లు పైన ఉండాలి కాబట్టి దగ్గరలో బోరు వేస్తున్నారని, దానిని నిలుపుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఐతే యర్రం రెడ్డి వాళ్ళు రాత్రికి రాత్రే 11-04-2024 న బోరువేయడం జరిగింది. వారి బోరువలన మాబోరులో నీటిమట్టం తగ్గిందని, వెంటనే మాబోరులో బురదనీరు వచ్చిందని వారు వాపోయారు. రెవిన్యూ సిబ్బంది సకాలం లో స్పందించిఉంటే ఇలా జరిగి ఉండేది కాదని, కావున చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వారుకోరారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ విజయభేరి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...స్థానిక న్యూ బాలాజీ కాలేజీలో ఉన్న ఎన్ఆర్ఐ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో విజయభేరి మోగించారని ఆ కళాశాల సీఈవో, స్టేట్ అకడమిక్ కోఆరినేటర్ జుపిటర్ ప్రసాద్ రావు తెలిపారు. సీనియర్ ఎంపీసీ, బైపిసిల్లో సాయి శరత్ చంద్ర 989, ఆర్ యశ్వంత్ 988, మార్కులు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా జూనియర్ ఎంపీసీలో కే నికిత465, కే లాస్య శ్రీ464, కే విమల శ్రీ463, బైపిసి లో ఎం పూజిత435 మార్కులు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కారకులైన ప్రిన్సిపాల్స్ కి, స్టాఫ్ కి అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు ఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఫైనాన్స్ డైరెక్టర్ కె భాస్కర్ రావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మెరుగైన ఫలితాలు సాధించిన తితిదే ఎస్వీ జూనియర్ కళాశాల



తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్. వి. జూనియర్ కళాశాల గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో గత సంవత్సరం 66 శాతం సాధించగా, ఈ సంవత్సరం 311 విద్యార్థులకు గాను 241 మంది పాసై 77.49 శాతం, ఉతీర్ణత సాధించారని, అలాగే మొదటి సంవత్సరంలో గత సంవత్సరం 42 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం, 438 విద్యార్థులకు గాను 249 మంది పాసై, 56.84 శాతం, ఉతీర్ణత సాధించారు. ఇక ద్వితీయ సంవత్సరంలో బి. రాజ శేఖర్ 978 (ఎమ్. ఈ. సి.) మార్కులతో కళాశాలలో మొదటి స్థానం సాధించగా, తర్వాత స్థానాల్లో, ఓ. భారత్ కుమార్ 965 (బై. పి.సి), ఎస్. పూబాలన్ 956(ఎమ్.పి.సి.), కె. ఆకాష్ 941(సి .ఈ. సి.) కె. వివేక్ 933 (హెచ్.ఈ.సి.) లో సాధించారు. మొదటి సంవత్సరంలో ఎస్. శ్యామ్ , (ఎమ్.ఈ. సి.), టి. జస్వంత్ (సి.ఈ. సి.) విద్యార్థులు 500 మార్కులకు 483 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు, తర్వాత స్థానాల్లో, కె. వెంకట చరణ్( బై. పి. సి) 440 మార్కులకు గాను 423, బి. భీముడు (ఎమ్. పి.సి.) 470 మార్కులకు గాను 445 మార్కులు సాధించారు, బి. జి. లింగడు (హెచ్.ఈ. సి) 500 గాను471 మార్కులతోఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఈ.ఓ.ఎ.వి.ధర్మారెడ్డి ,జె.ఈ.ఓ.వి.వీ రబ్రహ్మం , దేవస్థానం విద్యాశాఖాధికారి ఎ మ్. భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమగ్ర ప్రాణాలిక, ప్రోత్సాహం, సూచనలు, సలహాలు దోహదపడాయని కృతజ్ఞతలు తెలియజేస్తూ, కళాశాల అధ్యాపకుల కృషిని కొనియాడుతూ ఉతీర్ణులైనవిద్యార్థులకుశుభాకాంక్షలు తెలియజేసారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ..నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నారాయణ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాటు ఉత్తీర్ణతా శాతాన్ని కూడా నమోదు చేశారని డి.జి.యం. కొండలరావు తెలిపారు. ప్రథమ సంవత్సర యం.పి.సి. విభాగంలో మొత్తం 7 (ఏడుగురు) విద్యార్థులు 470కి 466 మార్కులు, బై.పి.సి. విభాగంలో 2 (ఇద్దరు) విద్యార్థులు 44 0కి 435 మార్కులు సాధించారని తెలిపారు. మొత్తంగా యం .పి.సి. విభాగంలో 460 మార్కులకు పైగా 281 మంది, బై.పి.సి. విభాగంలో 430కి పైగా 9 మంది సాధించారని, తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను డీన్లు, ప్రిన్సిపాల్స్ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

### ఇంటర్మీడియట్ ఫలితాల్లో
# స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కోట బీసీ గురుకులం

**కోట,మేజర్ న్యూస్** ...ఇంటర్మీడియట్ ఫలితాలలో మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకులం స్టేట్ ర్యాంక్ సాధించిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 గురుకుల పాఠశాలలో కోట బీసీ గురుకులం విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా మొదటి ర్యాంక్ తో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 100% ఫలితాలు సాధించగా, ద్వితీయ సంవత్సరం 97.5% ఫలితాలు సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీ కి చెందిన ఆర్ సాయి కృష్ణ 1000 మార్కులకు 987 మార్కులు సాధించి రాష్ట్ర మొదటి స్థానంలో నిలిచారు. అలాగే సిహెచ్ చెంచు మోహన్ బైపీసీలో 1000 మార్కులకు 964, సి శ్రావణ్ వెయ్యి సిఇసిలో 1000 మార్కులకు 909, కే దిల్షిక్ ఎం ఇ సి లో 1000 మార్కులకు 889 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు మాట్లాడుతూ మా గురుకులానికి స్టేట్ ట్యాంక్ సాధించిన ఎస్ సాయి కృష్ణ ను బోధనలో సహకరించిన ఉపాధ్యాయులను సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు.



# సీమలో బలిజలకు సీట్లులో మొండి చెయ్యి : వాసిరెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...రాయలసీమ జిల్లాల పరిధిలో బలిజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే సీట్ అయినా కేటాయించిందా అని కాపు జేఏసీ కన్వీనర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు ప్రశ్నించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బలిజలకు కాపు జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక బలిజలకు ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలకు దూరం చేశారన్నారు. వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తే సొంత ఇంటికి బాడుగలు (కప్పాలు) కట్టే పరిస్థితులు తీసుకొస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలకు చెందిన వారికి వివరిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఫోరం ఫర్ బెటర్ ఏపీ కన్వీనర్ ఆరేటి ప్రకాష్, ఆకురాతి రమేష్, చెంచు, బండ్ల లక్ష్మీపతి, వరప్రసాద్, విజయ్, హేమకుమార్, నాగరాజు, వెంకట్ రాయల్, కిషోర్, ఆల్వార్ మురళి, పురుషోత్తం, భాస్కర్ రాయల్, శశి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూముల తనిఖీ

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే వారిపై చర్యలు
- ముఖేశ్ కుమార్ మీనా



**తిరుపతి మేజర్ న్యూస్ :** తిరుపతి మేజర్ న్యూస్: ఎన్నికల ముందస్తు తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్శిటీలో స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింటు ను, కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, జేసి ధ్యానచంద్ర, మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్ తదితరులతో కలిసి ప్రారంభించి, సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగి, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా పారదర్శకంగా జరిగేలా అన్ని విధాలా ఎన్నికల మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. శుక్రవారం ఉదయం ఆం.ప్ర రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సెల్ఫీ పాయింట్ ను తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్,ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, జేసీ ధ్యాన చంద్ర, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ భారతి రిజిస్ట్రార్ రజని లతో కలిసి ప్రారంభించి అక్కడి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి విద్యార్థులతో, అధికారులతో ఓటు విలువ ప్రాముఖ్యతను వివరించేలా ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అని పలు నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పోల్ అయిన ఈవిఎం లను భద్రపరచు స్ట్రాంగ్ రూం లను, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల ఏప్రిల్18వ తేదీన రాష్ట్రంలో 4వ విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నదని, నామినేషన్ ప్రక్రియ ప్రారంభమై ఈ నెల 25 తో ముగుస్తుందని,మే 13 న ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. ఎన్నికలు జరగడానికి ముందు జిల్లాలో కలెక్టర్లు, ఎస్పీలు పనితీరు, ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు కంట్రోల్ రూమ్ పనితీరు, ఎస్ఎస్ఎస్టీ ల ఏర్పాటు, గ్రీవెన్స్ లను ఎలా పరిష్కరిస్తున్నారో చూడడానికి తనిఖీలు నిర్వహిస్తున్నానని ఇందులో భాగంగా ప్రకాశం జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, బోర్డర్ సెక్యూరిటీలు, నెల్లూరు జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, కంట్రోల్ రూం నిర్వహణను పరిశీలించడం జరిగిందనీ, తిరుపతి జిల్లాలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు కౌంటింగ్, స్ట్రాంగ్ రూం లను పరిశీలించడం జరుగుతుందని, అలాగే ఇక్కడ ఏర్పాటు చేసిన స్వీప్ సెల్ఫీ పాయింటు ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు మరియు పౌరురాలు ఓటరుగా నమోదు చేయించుకోవాలని, మరియు పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రం వచ్చి వారి ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో నాలుగు నెలల క్రిందట డ్రాఫ్ట్ రోల్ ప్రచురించ బడినప్పుడు కొత్తగా నమోదైన ఓటర్లు కేవలం 3లక్షల మాత్రమే ఉండేవని, అయితే ఎలక్షన్ కమిషన్ మరియు జిల్లాలోని కలెక్టర్లు, అధికారులు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ఆ సంఖ్య 10 లక్షల వరకు చేరుకుందని, ఈ సంఖ్య కేవలం 18 ఏళ్లు నిండిన వారివని, ఓటరుగా నమోదు చేసుకొనుటకు ఇంకను రెండు రోజులు అవకాశం ఉందని అన్నారు. 35 వేల ఎపిక్ కార్డులు అన్ఆతరైజ్డ్ గా డౌన్లోడ్ చేశారని అభియోగాలపై మీడియా వారు అడుగగా ఐఎఎస్ అధికారి మొదలుకొని మండల స్థాయి వరకు అధికారులపై చర్యలు తీసుకోవడం జరిగిందని, కేసు విచారణలో ఉందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రలోభాలకు ఓటర్లు ప్రభావితం కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవరైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకోవడానికి జిల్లా కలెక్టర్లను, ఎస్.పి లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంతటి ప్రధాన పార్టీ అయిన ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘిస్తే అట్టివారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మతపరంగా అప్పీల్ చేయరాదని, నిజనిర్ధారణ లేని ఆరోపణలు చేయరాదనీ, దేశ భద్రత భంగం కలిగించేవి ఉండరాదని,పలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లేకుండా రాజకీయ పార్టీలు నడుచుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రికి మరియు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుకి నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎంతటి వారైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన ఉద్యోగులపై గతంలో ఎన్నడూ లేనంతగా సస్పెండ్ చేయడం జరిగిందని, క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు రూ. 8 కోట్ల విలువ పైన సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీకి సూచిస్తూ స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, బలగాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోల్ అయిన ఈవీఎంల సీసీ కెమెరా పర్యవేక్షణ, సాయుధ బలగాల బందోబస్తు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తిరుపతి నిషాంత్ రెడ్డి, తాశిల్దార్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు

**స్వీప్ సెల్ఫీ పాయింటు ను ప్రారంభించిన ముఖేష్ కుమార్ మినా :** రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్ కుమార్ మినా తిరుపతి పద్మావతి మహిళా వర్శిటీలో ఏర్పాటు చేసిన స్వీప్ సెల్ఫీ పాయింటు ను శుక్రవారం ప్రారంభించి అక్కడి విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు .అనంతరం అక్కడి స్ట్రాంగ్ రూం లను తనిఖీ చేసారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ .,జేసీ ధ్యాన చంద్ర ,నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# బోడేవాండ్లపల్లి పంచాయతీలో 15 కుటుంబాలు వైకాపాలో చేరిక



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** యర్రావారిపాలెం మండలం.. బోడేవాండ్లపల్లి పంచాయతీలో టీడీపీ నుంచి 15 కుటుంబాలు వైఎస్ఆర్సీపీలో చేరారు. ఎక్కువ మంది యువత ఉండటం గమనార్హం. శుక్రవారం తుమ్మలగుంట తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో టీడీపీ యువత వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కొదవ లేదు.. తుడా ఛైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి డోకా లేదంటూ నినదించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ హోరెత్తించారు. పార్టీలో చేరిన యువతకు నేనున్నానంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భరోసా కల్పించారు. వైఎస్ఆర్సీపీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా తత్వం, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వ లక్షణాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు.. పార్టీలో చేరిన వారిలో మేదరమిట్టకు చెందిన మారయ్య, సిద్దేశ్వర్, రెడ్డప్ప, ప్రసాద్, భూమిరెడ్డి గారి పల్లికి చెందిన మహేష్, బాబు, నాగార్జున, ప్రణీత్, నాగలకుంట హరిజనవాడకు చెందిన సుబ్రమణ్యం, రెడ్డీశ్వర్, ఆకుల సాయి కుమార్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ రవి, డివిజన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి, గృహ సారధి కమల, సీనియర్ నాయకులు శివ కుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఇంటర్ ఫలితాల్లో సంచలనం సృష్టించిన శ్రీధర్స్ జూనియర్ కాలేజ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డు లోని శ్రీధర్స్ కాలేజ్ విద్యార్థులు నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించినట్లు చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలియజేశారు.మొదటి సంవత్సరం పరీక్షల ఫలితాలలో పి. నిఖిలేశ్వర్ రెడ్డి ఎంపీసీ విభాగంలో 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానములో,అలాగే బి.వన్సిక 464 మార్కులు, ఆర్. యుక్త 464 మార్కులు, ఈ. మంజుశ్రీ 464 మార్కులు, డి. పోషిత 463 మార్కులు, మహమ్మద్ ఇమ్రాన్ 462 మార్కులు,పి. పెన్నిధి 460 మార్కులు, మహమ్మద్ తాలిబ్ 460 మార్కులు, అదేవిధంగా 450 మార్కులు పై బడి 43 మంది విద్యార్థులు సాధించారు మరియు జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్. మేహనూర్ 433, టీ. తనుశ్రీ 426, కే. రెడ్డినాగగిరిధర్ 425, వి. అమృత 425 మార్కులు, అదేవిధంగా 420 మార్కులు పై బడి 10 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సర ఎంపీసీ మరియు బైపీసీ విభాగంలో ఈ. జయఆదిత్య 983 మార్కులు, ఎస్.వంశీకృష్ణారెడ్డి 983 మార్కులు, ఏ.చేతనశ్రీ 981 మార్కులూ, సి.శాంతి 981 మార్కులు, ఏ. ధృతి ప్రియా 979 మార్కులు, కే. హర్షవర్ధన్ రెడ్డి 979 మార్కులు, ఎం. వెంకటగీతికా 979 మార్కులు, అదేవిధంగా 950 మార్కులు పై బడి 58 మంది విద్యార్థులు సాధించారని చైర్మన్ మద్దినేని శ్రీధర్, అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులను పుష్ప గుచ్ఛాలతో అభినందించారు. ఈ ఫలితాలు కు తోడ్పడిన విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.



విజయ్ కేతనం చూపుతున్న శ్రీధర్ జూనియర్ కళాశాల విద్యార్థులు

# ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో శశి హవా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** స్థానిక తనపల్లి లోని శశి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అత్యధిక మార్కులతో పాటు ఉత్తమ ఫలితాలను సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో 1000 మార్కులకు గాను టి.ఎస్.ఎన్. వి.రవితేజ 985 ,జీ.కేశవ చౌదరి 985,యన్.లక్ష్మీప్రసాద్ 983, ఐ . యశ్వంత్ కుమార్ 982, యస్.అభిషేక్ 978 మార్కులు సాధించడమే కాకుండా 900 మార్కులకు పైగా 44.3 శాతం, ప్రథమ సంవత్సరం ఎం.పీ.సి విభాగంలో 470 మార్కులకు గాను. కే.కోమల్ 463, యమ్.మిథున్ 462, యన్. ఆర్.జితేంద్ర రెడ్డి 460 బి.పి.సి విభాగంలో 440 మార్కులకు గాను బి.ఆయేషా 432, డి.అబ్దుల్ వాజిద్ 429 మార్కులు,400 మార్కులకు పైగా 48.3 శాతం సాధించారు. ప్రథమ సంవత్సరంలో 98.9 శాతం, ద్వితీయ సంవత్సరం లో 97.5 శాతం ఉత్తీర్ణత సాధించి తిరుపతి జిల్లాలోని ప్రవేట్ జూనియర్ కాలేజీలలో ప్రథమ స్థానాన్ని సాధించడం గర్వకారణమని



కళాశాల సి.ఈ.ఓ. ఎన్.వి.జి ప్రసాద్, డీన్ డాక్టర్. ఎన్. హరినాథ్ రెడ్డి, ఇన్చార్జ్ కె.రామారావు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపక బృందాన్ని చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ లక్ష్మీ సుప్రియ, డైరెక్టర్స్ బూరుగుపల్లి కిరణ్ కుమార్, స్వాతి అభినందించారు.

# ఇంటర్ 2024 ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్: ఇంటర్ బోర్డు నేడు ప్రకటించిన 2024 ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులతో శ్రీచైతన్య విద్యాసంస్థలు అగ్రస్థానం ఎప్పటిలాగానే కొనసాగింది.సీనియర్ ఇంటర్ ఎంపీసీ ఫలితాలలో ఓ. మధుమిత (989), కె.పి. మోక్షిత (987), టి. లోహిత్ (987), గురు పవన్ (987), జిబి కీర్తి (986), బిఎం బిందు (986), సాయి స్వరూప యం. సాయి నవనీత (985), ఎ. రాఘవి (985), టి. అమృతవర్షిణి (985), బి. సాయికీర్తన (985), జి. భార్గవి (985), షేక్ షమీర్ అహమ్మద్ (985), యం, వి. కల్పన (985), బి. దివ్య (985) వంటి అగ్రస్థాయి మార్కులతో పాటు 950 పైన 684 మంది, 900 పైన 1918 మంది నిలిచారు. బైపిసి విభాగములో కె. ప్రియదర్శిని 986, డి. దివ్య 985, టి. కల్పన 984, యం. హిమవర్ష 983 వంటి ఉత్తమ మార్కులతో పాటు 950 పైన 84 మంది 900 పైన 650 మంది నిలిచారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ లో 470 మార్కులకు గాను యం. కీర్తన (466), యం. మహేశ్వరి (466), జె. మహేష్ (466), వి. సందీప్ (466), పి. జ్ఞానదీక్షిత (465), పి. పవన్కుమార్ (465), టి. నాగసారిక (465), యం.డి జావిద్ (465), వంటి అత్యుత్తమ మార్కులతో పాటు 450 పైగా 364 మంది 400 పైగా 2016 మంది విద్యార్థులు నిలిచారు. బైపీసీ విభాగములో 440 మార్కులకు గాను యన్. హరిత (433), ఇ భువన హాసిని (433), టి. శారదదేవి (433), యం. గీతిక (433), వంటి ఉత్తమ మార్కులతో పాటు 420 కి పైగా 39 మంది 400కు పైగా 341 మంది విద్యార్థులు నిలిచారు.పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకుల సాధనే ధ్యేయంగా కృషిచేస్తూ, ఇంటర్మీడియట్ పరీక్షలలో కూడా టాప్ మార్కుల సాధన అనేది సంస్థ యొక్క విశిష్ట ప్రణాళికలు, ఉత్తమ మెటీరియల్స్,అధ్యాపకుల నిరంతర కృషి మరియు ప్రోత్సాహం అని ఆ సంస్థల డైరెక్టర్స్ సుష్మా, నాగేంద్ర తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య తిరుపతి శాఖ ఎ.జి.యం. బి.వి. ప్రసాద్, అలాగే డీన్లు కె.యల్.జి.ప్రసాద్, రామమోహన్రావు, కుమార్, భాస్కర్ లతో పాటు ప్రిన్సిపాల్స్ అభినందించారు.









# వైసిపి ఎన్ని వేషాలు వేసిన గెలిచే ప్రసక్తే లేదు

## ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ ...**తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న జనసేన ను గెలిపిస్తే తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. తిరుపతి ప్రజలను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆయన కుమారుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభినయ్ రెడ్డిలు జలగల్లా పట్టిపీడించారని ఆయన ఆరోపించారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం 42, 43 డివిజన్లలో సాయంత్రం 35, 44 డివిజన్లలో ఆరణి శ్రీనివాసులు ప్రచారం నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జి ఆర్ సి మునికృష్ణం ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. తిరుపతిని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చిన తండ్రి కొడుకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. అభివృద్ధి పేరిట తండ్రీ కొడుకులు దోచుకున్న సొమ్మునంత కక్కించి బాధితులకు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన పోవాలంటే తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న జనసేన అభ్యర్థినైన తనను గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి పార్లమెంటుకు బిజెపి అభ్యర్థి అయిన వరప్రసాద్ ను కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, కోడూరు బాలసుబ్రమణ్యం, మందలపు మోహన్ రావు, ఎడిపై ప్రణీత్ టిడిపి క్లస్టర్ ఇన్ చార్జీలు పులుగోరు మురళీ, శ్రీధర్ వర్మ, దంపూరు భాస్కర్, సురా సుధాకర్ రెడ్డి, పుష్పవతి యాదవ్ ఎడిపై అలాగే యూనిట్ ఇన్చార్జీలు మహేష్ యాదవ్, ఊట్ల శ్రీనివాస యాదవ్, ఆర్పీ శ్రీనివాసులు, శ్రీలక్ష్మి, వార్డు అధ్యక్ష కార్యదర్శులు రూపేష్, ఎస్ వి ఎం శ్రీధర్, శంకర్, జగన్నాథం, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డ, ధనంజయ, సీనియర్ మహిళ నాయకులు సింధూజ రేవతి, జయంతి, వాణి, మునిరత్నం నాయుడు,జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఆకేపాటి సుభాషిణి, రాజారెడ్డి, ఆనంద్, బత్తిన మధుబాబు, రాజేష్ యాదవ్, మునస్వామి, చందులు, బిజేపీ నుంచి సామంచి శ్రీనివాస్, వరప్రసాద్, నాధముని రెడ్డి, ప్రేమ్ కుమార్, నరేష్, మురళీ, ప్రభాకర్, శేఖర్ పాల్గొన్నారు.

## 'కాప్' మూవీ ట్రైలర్ విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**మంచి యాక్షన్ చిత్రాలను రూపొందించిన డైరెక్టర్ సోముసుందరం తన ఖాతాలో కొత్త కోణంలో నిర్మించే సినిమా ను రూపొందిస్తున్నారు. శత్రుపురం, మన్యం రాజు చిత్రాలు ప్రేక్షకుల ఆదరణను పొందాయి. ఎన్నికల హడావిడి ముగియగానే సమాజానికి " కాప్ " సందేశం ద్వారా అందియనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ లాంచ్ శుక్రవారం తిరుపతి కరకంబాడీ మార్గంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రముఖ నటుడు రవిశంకర్ ప్రధాన పాత్ర పోషిస్తున్న కాప్ సినిమాలో నిఖిల్, రాజశేఖర్, తేజ కథానాయకులుగా నటిస్తున్నారని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. స్వశ్రీ క్రియేషన్స్- వాయుపుత్ర ఆర్ట్స్ బ్యానర్స్ పై యువ వ్యాపార వేత్త మాధవన్ సురేష్ నిర్మిస్తోన్న "కాప్" పొలిటికల్ సెటైర్స్ తో పాటు కమర్షియల్ ఎంటర్ టైనర్ గా సమాజానికి ఉపయోగపడే ఒక మంచి సందేసాన్ని ఇస్తూ అందర్నీ ఆలోచింపజేసేవిధంగా తెరకెక్కించామన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీసీఈలో చదివి అంచేలంచెలుగా ఎదిగి నేడు సినిమా ను చిత్రీకరించే స్థాయికి మాధవన్ సురేష్ ఎదగడం గర్వంగా ఉందన్నారు. చిత్ర దర్శకుడు సోముసుందరం మట్లాడుతూ శత్రుపురం, మన్యంరాజు, చిత్రాల తర్వాత డైరెక్ట్ చేస్తున్న మూడవ చిత్రం కాప్ అన్నారు. కథాంశం నచ్చి నిర్మాత మాధవన్ సురేష్ ఈ సినిమా తీయడానికి ముందుకు వచ్చారన్నారు. కాప్ చిత్ర సమర్పకురాలు రాధా సురేష్ మాట్లాడుతూ మూడేళ్లుగా డైరెక్టర్ సోముతో ట్రావెల్ అవుతున్నానని, సోము కథ చెప్పగానే బాగా నచ్చిందన్నారు. నిర్మాత కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మా అబ్బాయి మాధవన్ సురేష్ ముందుకు వచ్చాడన్నారు. ఈ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో నటులు హరీష్ రాయ్, క్రేన్ మనోహర్, జయచంద్ర, సంగీత దర్శకుడు మిలన్ జోషి, ఫైట్ మాస్టర్ సింగిల్, పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రతి ఉద్యోగి

### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తిరుపతి మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణలో భాగంగా పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రతి ఉద్యోగి తప్పక నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మినహాయింపు ఉండదని, అలాగే ఎన్నికల పోలింగ్ విధులకు హాజరయ్యే అధికారుల సంక్షేమం కొరకు జిల్లా అధికారి నియమించామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల విధులు కేటాయించబడిన జిల్లా నోడల్ అధికారులతో వారి విధుల కార్యాచరణపై కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రతి నోడల్ అధికారి వారి విధులకు సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి టైం లైన్ ప్రకారం కార్యాచరణ ప్రణాళికలతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించగలమని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రతి ఉద్యోగి తప్పక విధులకు హాజరు కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మినహాయింపు ఉండదని, అలాగే ఎన్నికల పోలింగ్ విధులకు హాజరయ్యే అధికారుల సంక్షేమం కొరకు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే వారి సంక్షేమం జిల్లా ఎన్నికల అధికారిగా తన బాధ్యత అని, పోలింగ్ విధులకు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తప్పక విధులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు ఉండదని, లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై సంబంధిత మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, బిఎల్వోలు వారి గ్రామ వార్డు పరిధిలో పర్యటించి ఎంసిసి ఉల్లంఘనలు లేవని ధృవీకరించాలని, బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎప్పటికప్పుడు అమలు, వాటి పర్యవేక్షణ ఉండాలని, ప్రత్యేక డ్రైవ్ చేసి గ్రామ వార్డు పరిధిలో పోస్టర్లు, స్టిక్కర్లు, హోర్డింగులు ఇంకా ఏమైనా ఉంటే వాటిని గుర్తించి తొలగించాలని ఆదేశించారు. ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్ లు పర్యవేక్షించాలని సూచించారు.ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది వారి ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు, ఎలక్షన్ సెల్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

### దశాబ్దాలుగా అందని పథకాలు

## భూమనవలనే అందాయి : శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**దశాబ్దాల కాలంగా తిరుమలలో నివాసం ఉంటున్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని, 2019 ఎన్నికల సమయంలో తిరుమల స్థానికుల అవస్థను ప్రత్యక్షంగా పరిశీలించిన భూమన కరుణాకర్ రెడ్డి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి దృష్టికి, అసెంబ్లీలో ప్రస్తావించి తిరుమల స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించారని తిరుమల వైసిపి యువ నాయకులు శ్రీనివాసులు యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 తిరుపతి టిటిడి పరిపాలన భవనం వద్ద తిరుమలలోని స్థానికులు అందరూ సమస్యలను ఏ కరువు పెడుతూ రోడ్డుపై నిరసన చేపట్టామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దశాబ్దాల కాలంగా తిరుమల స్థానికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పరిష్కారాలు చూపారన్నారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయాలు తిరుమలలో కూడా సచివాలయ నిర్మాణానికి నాంది పలికారున్నారు. ఎందుకు టీటీడీ కూడా స్థలం, నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్ వి సురేష్ మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి నేతృత్వంలోని టీటీడీ బోర్డు ద్వారా కాంట్రాక్టు కార్మికులకు, ఓటు కార్మికులకు జీతాలు పెంచడం, టిటిడి ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కలసి పెంచిన జీతాలను, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ లను నిలుపుదల చేయాలని ఈసీకి లేఖ రాయడం దారుణం అన్నారు. మంచి చేసిన వారిని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని, ఎన్నికల్లో ఇటువంటి పరిణామాల వల్ల ఎవరికి నష్టము వారే తెలుసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుమల వైసీపీ అధ్యక్షుడు చిన్నముని, చందు రాయల్, మాధవ, పవన్ కుమార్, జగన్, గిరి రాయల్, శీను పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎమరాల్డ్ విద్యార్థుల ప్రభంజనం



ఎ. వేలుమురుగన్ 458 జి.సి. నిఖిల్ జైన్ 975 ఆర్. గణేష్ 478 టి. వాసు 489 ఎం. రాధిక 968

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ....**ఇంటర్మీడియట్ బోర్డ్ శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని నరసింహ తీర్థం మార్గంలో గల ఎమరాల్డ్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిమ కనబరిచి మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల డైరెక్టర్లు ఇ. గిరిధర్, కె. విశ్వనాధ్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో వాసు 489, రోహిత్ 487, బాలాజీ 486, రమ్య 482, యశ్వంత్ 482, లక్ష్మీనారాయణ 482, వేలుమురుగన్ 458, గిరిచరణ్ 454, పూర్ణేష్ 453, గణేష్ 478, మనోజ్ 469, సంజయ్ ఆచారి 468, మయాంక్ 466, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నిఖిల్ జైన్ 975, ఖుషి 974, రాధిక 968, లిఖిత్ 967, ప్రణవ్ 961 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు.

## బీసీల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

### గంటల జీవరత్నం

**రామచంద్రపురం,మేజర్ న్యూస్ ...**రామచంద్రపురం మండలంబీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని రామచంద్రపురం మండల మాజీ తెలుగుదేశం పార్టీజనరల్ సెక్రెటరీ గంటల జీవరత్నం అన్నారు. శుక్రవారం గంగిరెడ్డి పల్లి పంచాయతీ పద్మావళిపురం గ్రామంలో జయహో బీసీ గర్జన గంటల జీవరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. . ఈ సందర్భంగా జీవరత్నం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోబీసీలకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందని ,బీసీలకు చట్టసభల్లో గౌరవం కలగాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రావాలని, చంద్రగిరి నియోజకవర్గం అభ్యర్థి అభివృద్ధి జరగాలంటే పులివర్తి నాని తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్క బీసీ నాయకుడు కూటమి అభ్యర్థి పులవర్తినానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి ,నాయకులు జనార్ధన్ చౌదరి ,చినబాబు ,ఢిల్లీనాథరెడ్డి ,గబ్బిళ్ళ మోహన్ యాదవ్ ,వాసు యాదవ్ ,నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలోపాల్గొన్నారు

# ఓటింగ్ తో సమైక్యత చాటుదాం

## వైశ్య సంఘం అధ్యక్షుడు దండుకుర్తి నరసింహులు పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఓటు అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, రాజ్యాంగం కల్పించిన ఓటును ఆర్యవైశ్యలందరకు..

సద్వినియోగం చేసుకొని తద్వారా సమైక్యతను చాటాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దండుకుర్తి నరసింహులు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆర్యవైశ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంఘ ప్రతినిధులు, సభ్యులతో కలిసి ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో సుమారు 20 వేలకు పైగా ఆర్యవైశ్యులు ఉన్నా ప్రతి సారి ఓటు వినియోగం తక్కువ శాతం నమోదు కావడం జరుగుతోందన్నారు. సమాజ సంక్షేమాన్ని కోరుతూ మన హక్కుగా ఉన్న ఓటు హక్కును నగరంలోని ప్రతి ఆర్యవైశ్యుడు  సద్వినియోగం చేసుకొని తద్వారా సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలని కోరారు. ఈమేరకు శనివారం నుంచి నగరంలోని ప్రతి ఆర్యవైశ్య కుటుంబాన్ని కలిసి వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పిస్తూ ఆర్యవైశ్యలందరూ వంద శాతం ఓటు వేసే విధంగా చైతన్య కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. తాము చేపట్టే ఈ చైతన్య కార్యక్రమానికి నగరంలోని ఆర్యవైశ్యులందరూ సహకారం అందించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీధర్, హేమచందర్, మహేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్ .** గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సిద్ధా, ఊపిరితిత్తుల డాక్టర్ హరిప్రసాద్ సహకారంతో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో శుక్రవారం నిరుపేద గర్భిణీ స్త్రీలకు భోజనాన్ని పంపిణీ చేశారు. డాక్టర్ రాజా, రవి చేతులు మీదుగా గర్భిణీ స్త్రీలకు భోజనాలను పంపిణీ చేశారు. డాక్టర్ రాజా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సేవలు అనన్య సామాన్యమని. దాతగా వ్యవహరించిన డాక్టర్ హరిప్రసాద్. సిద్ధా ఊపిరితిత్తుల నిపుణులు. అభినందిస్తున్నానని  అనేక గ్రామాల్లో తన సొంత ఖర్చులతో ఎంతోమంది పేదలకు సహాయం చేస్తూ అనేక అవార్డులు పొందారని. అటువంటి మంచి డాక్టర్ జె వి వి ద్వారా సేవ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. గర్భిణీ స్త్రీలందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత డెలివరీ చేసుకొని. ప్రభుత్వం వారు ఇచ్చేటువంటి 5000/- రూపాయలను తీసుకోవాలని సూచించారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ సలహా మేరకు నడుచుకోవాలని కోరారు. హరిప్రసాద్ మాట్లాడుతూ జే వి.వి. సమాజంలో మంచి కోసం ప్రయత్నిస్తుంటారని. నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, రామ మోహన్, సుబ్బారావు, శ్రీనివాసాచారి, ప్రభాకర్, కటకంశ్రీను, జగదీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



**గూడూరు, మేజర్ న్యూస్...**అధికార పార్టీ అండతో సిండికేట్ గా ఏర్పడి ఎండీఎల్ లైసెన్స్ దారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్న వారితో పాటు, వారికి సహకరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు డిమాండ్ చేశారు. మైనింగ్ అధికారుల అండదండలతో మైనింగ్ సిండికేట్ మాఫియా చేస్తున్న అరాచకాల నుంచి కాపాడుకునేందుకుకు జనసేన పార్టీ మద్దత్తు కావాలని మినరల్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం జనసేన పార్టీ నాయకులకు వినతిపత్రం  అందజేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 100 మందికి క్వార్జ్ మరియు ఫాల్స్పర్  మైన్స్ లకు అనుమతులు మంజూరు చేసి ఉండగా సిండికేట్ మాఫియా ప్రోద్బలంతో అధికారులు కేవలం ఐదు, ఆరు మంది మాత్రమే వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు ఇచ్చి మిగిలిన వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బ్లాక్ చేయడం జరిగిందన్నారు. లోడు తో వెళుతున్న వాహనలను సిండికేట్ పేరుతో ప్రయివేటు వ్యక్తులు ఆపి అక్రమంగా జె టాక్స్ పేరిట వసూళ్లు చేస్తున్నారని, ప్రశ్నిస్తే దాడులకు దిగబడడం దారుణమన్నారు. జె మాఫియా చేస్తున్న అక్రమాల పై చర్యలు తీసుకోవాలని మైనింగ్ డీడీ, డీఓఎం, జిల్లా కలెక్టర్ కి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. న్యాయస్థానాల ఉత్తర్వులను ఖాతరు చేయకుండా సిండికేట్ మాఫీయా కు అండగా అధికారులు నిలవడం సిగ్గు చేటన్నారు. మైనింగ్ మాఫియా కు అండగా ఉన్న అధికారుల పై ఎన్నికల కమిషన్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో పాటు ఏండీఎల్ అసోసియేషన్ న్యాయంగా వ్యాపారం చేసుకునేందుకు జనసేన పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.

## మద్యం దుకాణాలలో అంతులేని అవినీతి

**గూడూరు, మేజర్ న్యూస్ ...**ప్రభుత్వ మద్యం పాలసీ పేరుతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతులేని అవినీతికి పాల్పడ్డారని కూటమి నాయకులు ఆరోపించారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో  కూటమి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం  కూటమి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తామని రాష్ట్రంలోని మహిళలకు హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన అనంతరం వైసిపి ప్రభుత్వం మద్యాన్ని నిషేధం చేయకపోగా ప్రభుత్వమే మద్యం దుకాణాలను అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.  నాసిరకం  మద్యాన్ని అమ్మడం ద్వారా వేలాది మంది మృత్యువాత పడ్డారని అదేవిధంగా వేలాదిమంది అనారోగ్యానికి గురి అయ్యారని  ఒక స్వచ్ఛంద సంస్థ  నిర్వహించిన సర్వే ద్వారా వెల్లడి అయ్యిందని వివరించారు. దీనికి తోడు 20 సంవత్సరాల కాలం పాటు రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయంపై  వైసిపి ప్రభుత్వం తీసుకున్న రుణం తీసుకోవడం సిగ్గుచేటని దుయ్యపట్టారు . వైసిపి తీసుకు వచ్చిన మద్యం పాలసీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు అతని అనుచరులకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరించిన ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అయినటువంటి వాసుదేవరెడ్డిని  తొలగించాలని  డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు తీగల  చంద్రశేఖర్, టిడిపి , జనసేన పార్టీ , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

